
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
ఎన్టీఆర్ కృష్ణా
శుక్రవారం 09 జనవరి 2026


## దళిత మహిళను మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నియమించిన ఘనత
# శ్రీరాం రాజగోపాల్

**ఎంఎస్ రాజు.దళితుల కేరింతలతో దద్దరిల్లిన సభా ప్రాంగణం**
**అగ్రవర్ణాల సన్మాన సభకు మించి ఘనంగా నిర్వహించిన దళిత చైర్మన్ అభినందన సభ**



**జగ్గయ్యపేట డిసెంబర్ 8 మేజర్ న్యూస్ :** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యుల అభినందన సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అధ్యక్షత వహించారు.ఈ సభలో ముఖ్య అతిథులుగాఎంపీ శ్రీ కేశినేని శివనాథ్ (చిన్ని),కేడిసిసి బ్యాంక్ చైర్మన్ హ నెట్టెం రఘురాం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ ఎమ్మెల్యే మరియు మాజీ మంత్రివర్యులు నక్క ఆనంద్ బాబు ,ఎమ్మెల్యే మరియు టీటీడీ బోర్డు డైరెక్టర్ ఎం.ఎస్. రాజు హాజరై సభను ఘనపరిచారు.ఈ సందర్భంగా ముందుగా పట్టణంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ నివాసం నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నందమూరి తారక రామారావు బాబు జగజీవన్ రావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా సభా ప్రాంగణమైన మార్కెట్ యార్డ్‌కు చేరుకుని అభినందన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు.దళిత మహిళను, అంగన్వాడి టీచర్ మల్లెల సీతమ్మ ని

మిగతా 2 లో..

జిల్లాలో వచ్చే వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా
# చర్యలు తీసుకోవాలి

**ప్రభుత్వ సంస్థలకు మంజూరైన పారిశుధ్య సముదాయాలను సత్వరమే పూర్తి చేయాలి...**
**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



**మచిలీపట్నం మేజర్ న్యూస్**
జిల్లాలో వచ్చే వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ సంస్థలకు మంజూరైన పారిశుధ్య సముదాయాలను సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్

మిగతా 2 లో..

## ఇంటర్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు




9 లో..

## నైనవరంలో కబ్జాకోరులకు
# అండగా అధికారులు

- ◆ప్రజలు ఫిర్యాదు చేసినా నో యాక్షన్
- ◆ ఇంతవరకు పట్టించుకోని ఎమ్మార్వో
- ◆కానరాని సర్వేయర్...
- ◆మామూళ్లు అందాయంటూ గ్రామంలో ప్రచారం...
- ◆ కబ్జాకోరులనుంచి స్థలం కాపాడి స్థానికులకు ఇవ్వాలని ఎమ్మెల్యే యార్లగడ్డ ను కలిసే యోచనలో నైనవరం గ్రామస్థులు..
- ◆గ్రామంలోని చెరువులకు రక్షణ కల్పించలేని అధికారులు...
- ◆జలవనుల శాఖ అధికారులకు కనిపించని చెరువులు...
- ◆ ఫిర్యాదులు ఇచ్చిన పట్టించుకోని విజయవాడ రూరల్ ఎమ్మార్వో...



విజయవాడ రూరల్ మేజర్ న్యూస్...



9 లో..

## దళిత మహిళను మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నియమించిన ఘనత

# శ్రీరాం రాజగోపాల్

(మొదటి పేజీ తరువాయి..)

వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నియమించడం సామాజిక న్యాయానికి నిదర్శనమని, మహిళలకు, దళిత వర్గాలకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు ఇది స్పష్టమైన ఉదాహరణని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూముందుగా మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ, వైస్ చైర్మన్ అడుసుమల్లి ప్రభాకర్, పాలకమండలి సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకు వెళుతున్న ఘనత కూటమీ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి దక్కుతుందన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ ద్వారా రైతులను ఆదుకుంటూ సబ్సిడీ మీద లోన్లు అందిస్తూ, రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా చేస్తూ, మద్దతు ధర కల్పిస్తూ మన ప్రభుత్వం ముందుకు పోతుంది అని అన్నారు. నియోజకవర్గంలో పోలంపల్లి ప్రాజెక్టు 30 వేల ఎకరాలకు నీరు అందించే విధంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) , కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం , టీడీ జనార్ధన్ నేను కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లాం ఈ సందర్భంగా పోలంపల్లి ఆయకట్టు రైతులకు నిరంధించాలని కోరమన్నారు. ముత్యాల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును 2019 లో తెలుగుదేశం ప్రభుత్వం పనులకు శంకుస్థాపన చేసాము. తదనంతరం అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ముక్త్యాల లిఫ్ట్ స్కీమును స్థల మార్పిడి చేసి పనుల పురోగతి లేకుండా ప్రజలను ప్రజలను మభ్యపెట్టారు. వ్యవసాయదారులకు వ్యవసాయ కూలీలకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు ఇటువంటి ప్రభుత్వానికి మీ అందరి ఆశీస్సులు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ ఒక మహిళకు ఒక పదవిని ఇస్తే అనేక మంది మహిళలు సంతోషిస్తారని అన్నారు. మహిళలకు పెద్దపీట వేయడంలో తెలుగుదేశం పార్టీకి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, ఈ విషయంలో ఎలాంటి సందేహం అవసరం లేదని స్పష్టం చేశారు. మహిళా సాధికారతకు పునాదులు వేసిన దివంగత నందమూరి తారకరామారావు మహిళలకు తెలుగు భాషలో గుర్తింపును కల్పించడమే కాకుండా మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించడం, ఆస్తుల్లో సగభాగం హక్కు కల్పించడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తు చేశారు. ఆ మార్గాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరింత ముందుకు తీసుకెళ్తూ డ్వాక్రా మహిళలను ప్రోత్సహించడం, చదువు, ఉపాధి అవకాశాలు కల్పించడం, ఆర్థిక అక్షరాస్యతను నేర్పించడం ద్వారా మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఇవన్నీ తెలుగుదేశం పార్టీ మహిళలను ఎంతగా గౌరవిస్తుందో చెప్పే నిదర్శనాలని అన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు చైర్మన్ పదవి రైతాంగానికి అత్యంత దగ్గరైన బాధ్యత అని, అన్నదాతలకు ఎలాంటి సమస్య వచ్చినా మార్కెటింగ్ వ్యవస్థ ద్వారా పరిష్కరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతులకు విస్తృతంగా సహాయ సహకారాలు అందిస్తూ “అన్నదాత సుఖీభవ” పథకం ద్వారా 46 లక్షల రైతుల ఖాతాల్లో దాదాపు రూ. 6,310 కోట్లను జమ చేసిందని తెలిపారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో “అమర జీవితం జలధార” పథకం కింద రూ. 350 కోట్లతో ప్రాజెక్టును రూపకల్పన చేసి, ప్రతి ఇంటికీ మంచినీటి కనెక్షన్లు ఏర్పాటు చేయడం ద్వారా లక్షలాది మందికి స్వచ్ఛమైన తాగునీరు అందించామని చెప్పారు. గత ప్రభుత్వంలో రైతులు ధాన్యానికి సరైన ధర ఇవ్వలేదని ఫోన్ చేసే పరిస్థితి ఉండేదని, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్ద ఎత్తున ధాన్యం కొనుగోలు చేసి, 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే రూ. 120 కోట్ల నిధులను కూడా జమ చేసినట్లు వివరించారు. రైతులు ఎన్నాళ్లుగానో ఎదుర్కొంటున్న పాసుపుస్తకాల సమస్యను పరిష్కరించి, రాజముద్రలతో కూడిన పాసుపుస్తకాలను అందించామని, నాలా చట్టాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. ఇల్లు లేని పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్ల స్థలాన్ని ఉచితంగా ఇవ్వడానికి దరఖాస్తుల సేకరణ పూర్తయిందని అన్నారు. అలాగే పాఠశాలలకు వెళ్లే పిల్లలకు డొక్కా సీతమ్మ పథకం ద్వారా నాణ్యమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో సన్న బియ్యంతో పలావు వంటి పోషకాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రభుత్వ విధానాలు రైతులు, మహిళలు, పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని సాగుతున్నాయని గద్దె అనురాధ గారు స్పష్టం చేశారు. బి కే డి సి సి బ్యాంక్ చైర్మన్ నెట్టెం శ్రీ రఘురామ్ మాట్లాడుతూ ఈ సందర్భంగా ఎస్సీ మహిళకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రావడం ఎంతో సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. ఈ శుభసందర్భంగా జగ్గయ్యపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన మల్లెల సీతమ్మ కి, పాలకవర్గ సభ్యులందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ అవకాశం జగ్గయ్యపేట మార్కెట్ కమిటీకి గర్వకారణమని అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం కుల, మత, వర్గ భేదాలు లేని సమాన సమాజాన్ని నిర్మించాలనే మహత్తర లక్ష్యంతో రూపొందిందని గుర్తు చేశారు. అయితే ఆ రాజ్యాంగంలోని సామాజిక న్యాయ స్ఫూర్తిని వేగంగా అమలు చేసిన పార్టీగా 1982లో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ చరిత్రలో నిలిచిందని పేర్కొన్నారు. 35 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రాజ్యాంగ అమలు పూర్తిస్థాయిలో జరగలేదని, కానీ ఎన్టీ రామారావు గారి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ సామాజిక న్యాయం సాధనకు కొత్త దిశను చూపిందని తెలిపారు. అదే సిద్ధాంతాన్ని నేటికీ తెలుగుదేశం పార్టీ కొనసాగిస్తూ, నిర్లక్ష్యం లేని పాలన దిశగా ముందుకు సాగుతోందని అన్నారు. జగ్గయ్యపేట చరిత్రలో తొలిసారిగా ఎస్సీ మహిళకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందని, ఇది పార్టీ యొక్క సామాజిక నిబద్ధతకు నిదర్శనమని నెట్టెం శ్రీ రఘురాం పేర్కొన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఒక ఎస్సీ మహిళకు దక్కడం ఎంతో ఆనందకరమని, ఇది తెలుగుదేశం పార్టీ సామాజిక న్యాయానికి ఇచ్చే ప్రాధాన్యతకు నిదర్శనమని అన్నారు. బిఅభివృద్ధి సంక్షేమం రెండింటినీ సమపాలనలో ముందుకు తీసుకువెళ్లగలిగిన ఏకైక నాయకుడు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారేనని తెలిపారు. ఆయన నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి జగ్గయ్యపేట నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలులోకి వచ్చాయని చెప్పారు. రాబోయే కాలంలో జగ్గయ్యపేట పట్టణానికి రూ. 100 కోట్లతో త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, త్వరలోనే టెండర్లు పిలవనున్నట్లు తెలిపారు. అలాగే, జగ్గయ్యపేటను డిఫెన్స్ కారిడార్‌గా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, దీని ద్వారా స్థానిక యువతకు మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిని ఆరు లైన్లుగా అభివృద్ధి చేయడంలో జగ్గయ్యపేట కీలక పాత్ర పోషిస్తుందని, అలాగే కోదాడ జగ్గయ్యపేట రహదారి కూడా ఇప్పటికే మంజూరైందని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు మహిళలు, విద్యార్థులు, పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణం, విద్యార్థులకు ఫీజు సహాయం, పెన్షన్లు వంటి పథకాలు ప్రజలకు పెద్ద ఎత్తున ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వల్లే రాష్ట్రంలో నేడు పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. ఇప్పటివరకు నిర్వీర్యమైన మార్కెట్ యార్డులను పునరుజ్జీవింపజేసి, ప్రతి మార్కెట్ యార్డ్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడేలా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్‌లో ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్, సభ్యులందరికీ అభినందనలు తెలియజేస్తూ, కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాట్లాడుతూ దివంగత నేత నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తుల్లో సమాన హక్కులు కల్పిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని గుర్తు చేశారు. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా నడిపిస్తూ, డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసి, రాజకీయంగా అవకాశాలు కల్పించిన నాయకుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. దళితుడిని హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వ్యక్తి అనంత్ బాబుకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి, ముఖ్యంగా జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని విమర్శించారు. అయితే ఒక అంగన్వాడీ టీచర్‌ను ఎమ్మెల్యేగా నిలబెట్టి గెలిపించి అసెంబ్లీకి పంపిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని స్పష్టం చేశారు. దీనిని బట్టి దళితుల పట్ల ఏ పార్టీకి ఎంత గౌరవం ఉందో ప్రజలు అర్థం చేసుకుంటారని అన్నారు. అదేవిధంగా జగ్గయ్యపేటలో ఒక అంగన్వాడీ టీచర్‌ను మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా నియమించిన ఘనత తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి దక్కుతుందని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు ప్రశంసించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ మాట్లాడుతూ జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దళితులపై ఉన్న అపారమైన ప్రేమతో, జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని దళిత మహిళనైన తనకు అప్పగించడం గర్వకారణమన్నారు. ఇది తనకే కాకుండా సమస్త దళిత సమాజానికి దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. దళితుల పట్ల శాసనసభ్యులు తాతయ్య చూపుతున్న ఆదరణ, గౌరవానికి తాము ఎప్పటికీ రుణపడి ఉంటామని, దళిత బిడ్డలంతా ఆయనకు వెన్నుదన్నుగా నిలబడతామని స్పష్టం చేశారు. అలాగే, ఈ ప్రతిష్టాత్మక అవకాశం కల్పించిన శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కి శ్రీరాం సోదరులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, మనసావాచా వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని మల్లెల సీతమ్మ తెలిపారు. మల్లెల సీతమ్మ ని జగ్గయ్యపేట మార్కెట్ యార్డు చైర్మన్ గా నియమించిన సందర్భంగా జగ్గయ్యపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు మరియు జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అడుసుమల్లి ప్రభాకర్ మాట్లాడుతూ ఈ అభినందన సభకు హాజరైన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఏర్పాటైన ఈ మార్కెట్ యార్డ్ కమిటీ ద్వారా రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ఎరువులు అందుబాటులో ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని, రైతుల అవసరాలకు ఎప్పుడూ కమిటీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర , మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు మాట్లాడుతూ.... మార్కెట్ యార్డ్ పురోభివృద్ధికి పాలకమండలి సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గంలోని రైతులకు మేలు చేసే విధంగా కృషి చేయాలని సూచించి సభకు ముగింపు పలికారు. బి ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు మరియు వివిధ హోదాలలో ఉన్న కూటమీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## జిల్లాలో వచ్చే వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)

డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి ఛాంబర్ లో గ్రామీణ మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రానున్న వేసవి ఎలాంటి మంచినీటి కొరత రాకుండా అన్ని సమ్మర్ స్టోరేజీ చెరువులను నింపుకోవడం జరిగిందని, ఏప్రిల్ మొదటి వారం వరకు వీటి ఎద్దడి లేకుండా గడపవచ్చన్నారు. ఒక ప్రాంతం నుండి ఇంకొక ప్రాంతానికి మంచినీటి రవాణా కు బదులుగా ఆ ప్రాంతంలో బోర్లు వేయాలన్నారు. జిల్లాలో ఏలూరు కాలువ పరిధిలో ఎనికెపాడు వద్ద దిగువ సొరంగం మూసివేసే పరిస్థితి ఉండడంతో దాని పరిధిలోని గన్నవరం, గుడ్లవల్లేరు మండలాల పరిధిలో ఉన్న మొత్తం 31 సమ్మర్ స్టోరేజీ చెరువులను ముందుగానే నింపుకోవడం జరిగిందన్నారు. పలు సచివాలయాల్లో సంక్షేమ వసతి గృహాలు గురుకులాల్లో సామూహిక పారిశుద్ధ్య ప్రాంగణాలు 697 మంజూరు కాగా 168 పూర్తయ్యాయని 210 పురోగతిలో ఉన్నాయన్నారు. అందులో 226 పనులు రద్దు చేయగా ఇంకా 93 పనులు అసలు మొదలు కాలేదన్నారు. ప్రభుత్వ సంస్థల పరిధిలోనీ మరుగుదొడ్ల నిర్మాణం ఆలస్యం చేయడం సరైనది కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. పూర్తయిన పనులకు సంబంధించి బిల్లులను నిధి పోర్టల్ లో వెంటనే అప్లోడ్ చేసి చెల్లింపులు జరపాలన్నారువ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో భాగంగా 650 మరుగుదొడ్లు మంజూరు చేయగా ఇప్పటికీ 98 మరుగుదొడ్లు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయన్నారు అన్ని సత్వరమే నిర్మించుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని 477 గ్రామాలు ఉండగా అందులో ఇప్పటికే 459 గ్రామాలను ఓడిఎఫ్ ప్లస్ ఆదర్శ గ్రామాలుగా ప్రకటించడం జరిగిందని, మిగిలిన 8 గ్రామాలను కూడా ఆ విధంగా ప్రకటించేందుకు అన్నీ ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో మరుగుదొడ్లు, మంచినీటి వసతి ఏర్పాట్ల కోసం మంజూరైన 61 పనులలో 3 పనులు పూర్తయ్యాయని, 36 పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని మరో 22 పనులు ఇంకను మొదలు కాలేదన్నారు. పురోగతిలో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేయడంతో పాటు ఇంకా ప్రారంభం కానీ పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. ఎంపీ లాడ్స్ కింద 18 పనులు మంజూరు కాగా అందులో ఇప్పటికీ 12 పనులు పూర్తయ్యాయని మిగిలిన 6 పనులు కూడా సత్వరమే పూర్తి చేయాలన్నారుజిల్లాలో 8.60 కోట్ల రూపాయల సి ఎస్ ఆర్ నిధులతో 53 పనులు మంజూరు కాగా అందులో 41 పనులు పూర్తయ్యాయని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. . వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు తగిన చర్యలు ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సోమశేఖర్ డిఈఈ లు సుధాకర్, సత్యనారాయణ, ప్రసన్న, నారాయణరావు ఎస్ ఈ కార్యాలయం ఇంజనీర్ రత్న రావు పలువురు ఏఈలు పాల్గొన్నారు.

## హెల్మెట్ ను భారంగా కాకుండా

# బాధ్యతగా స్వీకరించి ధరించండి

**నిర్లక్ష్యంగా ద్విచక్ర వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడొద్దు.**

**మీ కుటుంబాన్ని అంధకారంలోకి నెట్టి వేయవద్దు**

**హెల్మెట్ ర్యాలీలో పాల్గొని హెల్మెట్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ**





**మచిలీపట్నం మేజర్ న్యూస్**

హెల్మెట్ ధరించడాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించి ధరించాలని దాన్ని భారంగా భావిస్తే మన కుటుంబ భారం ఇతరులపై పడుతుందని నిర్లక్ష్యాన్ని వీడి ప్రతి ఒక్కరు ద్విచక్ర వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఈరోజు కోనేరు సెంటర్ నుండి నిర్వహించిన హెల్మెట్ ర్యాలీలో జిల్లా ఎస్పీ వి. విద్యసాగర్ నాయుడు స్వయంగా హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాన్ని నడిపి ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ హెల్మెట్ ర్యాలీ కోనేరు సెంటర్ నుండి కోటతుల్ల వారి సెంటర్, నాయర్ బట్టి సెంటర్ పరాసు పేట, లక్ష్మీ టాకీస్ సెంటర్, రేవతి సెంటర్ మీదుగా తిరిగి కోనేరు సెంటర్ వరకు నిర్వహించగా ఈ కార్యక్రమాన్ని ఎస్పీ గారు అడిషనల్ ఎస్పీ ఇతర పోలీసు అధికారులతో కలిసి జండా ఊపి ప్రారంభించారు. అందులో భాగంగా హెల్మెట్ యొక్క వినియోగం దాని యొక్క ఉపయోగాలు గూర్చి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు సిబ్బంది పుర ప్రజలు ఉత్సాహంగా పాల్గొని హెల్మెట్ ధరించి పురవీధుల వెంబడి ద్విచక్ర వాహనాలు నడిపారు . ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. కృష్ణా జిల్లావ్యాప్తంగా అత్యధిక భాగం జాతీయ రహదారికి అనుసంధానం కలిగి ఉంది. జాతీయ రహదారుల వెంబడి గాని మారుమూల గ్రామ పట్టణ ప్రాంతాల్లో ఉన్న రహదారులపై గాని రాష్ట్రవ్యాప్తంగా అనేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. జిల్లావ్యాప్తంగా జరిగిన రహదారి ప్రమాదాలను గమనిస్తే అత్యధిక శాతం ద్విచక్ర వాహనాల మీద వెళ్లేవారు ప్రమాదాలకు గురై హెల్మెట్ ధరించకపోవడం వలన మరణ బారిన పడుతున్నారు. రహదారి ప్రమాదాల బారినపడి గాయపడిన వారిని గమనిస్తే హెల్మెట్ ధరించడం వలన గాయపడిన వారే తప్ప మరణించిన దాఖలాలు ఎక్కడా లేవు. హెల్మెట్ యొక్క ఉపయోగం గూర్చి ప్రజల్లో కృష్ణా జిల్లా పోలీస్ శాఖ తరపున విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. అలాగే ధరించని వారిపై జరిమానా విధించి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, కొంతమందిలో అవగాహన లేకపోవడం కారణంగా ధరించడాన్ని విస్మరిస్తున్నారు. హెల్మెట్ ధరించడం సమాజానికి మీరు చేసే మేలు కాదు. మీరు మీ కుటుంబానికి రక్షణ కవచంగా నిలవడం. అనుకోని ప్రమాదం ఏదైనా సంభవిస్తే మీ కుటుంబం రోడ్డున పడకుండా మీరు వారికి అందించే భరోసా. హెల్మెట్ ర్యాలీ ముఖ్య ఉద్దేశం ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించి ఏ ఒక్కరు ప్రమాదాల బారినపడి మరణించకుండా తీసుకుని చర్యల్లో భాగమే. హెల్మెట్ ధరించడాన్ని భారంగా భావించొద్దు. మీ కుటుంబానికి మీరు అందించే బాధ్యతగా స్వీకరించండి. గడిచిన డిసెంబర్ నెల మొత్తం జాతీయ రహదారిపై నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా మంచు కారణంగా జరిగే ప్రమాదాలను నియంత్రించడానికి, అత్యధిక వేగం నియంత్రించడానికి, రేడియం స్టిక్కర్లతో కూడిన డ్రమ్ములు ఏర్పాటు చేయడం, సైన్ బోర్డు, హెచ్చరికలు, బార్ గేట్స్ ఏర్పాటు చేయడం కారణంగా డిసెంబర్ నెల మొత్తాన్ని గమనిస్తే రహదారి ప్రమాదాల కారణంగా మరణాలు గణనీయంగా తగ్గాయి. ప్రజలందరికీ తెలియజేసేది ఏమంటే నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దు. అలాగే భర్త గదున వెళ్లాలని అడ్డదారుల్లో ప్రయాణాలు సాగించి మీకే కాకుండా మీ తోటి వారి ప్రమాదాలకు కారణం కావొద్దు. పశువుల యజమానులు కూడా అకారణంగా రహదారులపైకి పశువులను విడిచిపెట్టి రహదారి ప్రమాదాలకు కారణం అవ్వద్దు. హెల్మెట్ ధారణపై జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ ఎవరైతే చట్టాన్ని ఉల్లంఘించి హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపుతారు వారిపై చట్టపరమైన చర్యలకు ఉపక్రమించడం జరుగుతుందని, కావున ప్రజలందరూ పోలీస్ వారికి సహకరించి సురక్షితంగా మీ గమ్యస్థానాలకు చేరేలా భద్రతా ప్రమాణాలు పాటించాలని తెలిపారు.

## వసతి గృహ విద్యార్థుల ఏకాగ్రతకు స్టడీ ప్లాంకుల పంపిణీ

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ జనవరి 08 :**



కృష్ణా సంకల్పం కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించిన సందర్భంగా గుడ్లవల్లేరు మండల పరిధిలోని ఎస్సీ విద్యార్థుల సంక్షేమానికి సంబంధించి కీలక కార్యక్రమం గురువారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా డోకిపర్రులోని ఎస్సీ గర్ల్స్ హాస్టల్ మరియు కౌతరం లోని ఎస్సీ బాయ్స్ హాస్టల్‌లలో విద్యార్థులకు అవసరమైన స్టడీ ప్లాంకులు పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థుల చదువుకు మరింత అనుకూలమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ పంపిణీ చేపట్టబడింది. ఈ కార్యక్రమానికి గుడ్లవల్లేరు మండల ప్రత్యేక అధికారి జి. రమేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.డి. ఇమ్రాన్, తహసీల్దార్ బి. లోకరాజు తదితర అధికారులు పాల్గొన్నారు. అధికారులు విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాభ్యాసం, వసతులు, అవసరాలపై వివరాలు తెలుసుకున్నారు. స్టడీ ప్లాంకులు అందుకోవడం వల్ల తమ చదువులో మరింత ఏకాగ్రత పెరుగుతుందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, జిల్లా కలెక్టర్ చొరవతో తమకు ఈ సౌకర్యం కల్పించబడినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, అధికారుల ద్వారా జిల్లా కలెక్టర్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల జీవితాల్లో సానుకూల మార్పుకు దోహదపడుతుందని జి బిసి సంక్షేమ అధికారి, మండల ప్రత్యేకొధికారి రమేష్ తదితర అధికారులు పేర్కొన్నారు.



## కెవికె ను సందర్శించిన బాపట్ల రైతులు



**ఘంటసాల, మేజర్ న్యూస్:**

రైతులు, వ్యవసాయ శాఖ వారు ఆత్మ సంస్థ అధికారులు కలిసి రైతు వ్యవసాయ విజ్ఞాన యాత్రలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రంను సందర్శించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా డి. సుధారాణి కృషి విజ్ఞాన కేంద్రం యొక్క విధుల వివరాలు, పనితీరు కేంద్రంలో జరుగుతున్న వరి మినుము విత్తన ఉత్పత్తి గురించి, కృషి విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమాలు, క్షేత్ర స్థాయి పరిశోధనలు, ప్రథమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాల వివరాలు తెలియచేశారు. కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన డెమో యూనిట్స్ అయిన షేడ్ నెట్ లో మొక్కల పెంపకం, న్యూట్రి గార్డెన్, కోళ్ల పెంపకం, మేకల పెంపకం, పాడి పెంపకం, భూసార పరీక్ష కేంద్రం, జీవ నియంత్రణ ప్రయోగశాల సందర్శించారు. ఈ సందర్శనలో కేవికే శాస్త్రవేత్తలు, బాపట్ల గుంటూరు జిల్లాల వ్యవసాయ శాఖ అధికారులు, ఆత్మ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు ఎదగాలి

### ఎస్సీ బాలికల వసతిగృహంలో స్టడీ టేబుల్స్ పంపిణీ

**చల్లపల్లి,మేజర్ న్యూస్**



విద్యార్థినిలు పట్టుదల, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని చల్లపల్లి తహసీల్దార్ డి.వనజాక్షి, ఎంపీడీవో ఆనందకుమారిలు సూచిం చారు. చల్లపల్లి దళితవాడలోని ఎస్సీ బాలికల వసతిగృహంలో విద్యార్థినిలకు స్టడీ టేబుల్ను గురువారం సాయంత్రం పంపిణీ చేశారు. సంకల్పం పేరుతో జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ నూతన సం వత్సరం సందర్భంగా కేక్లు, పుష్పగుచ్చాలు, స్వీట్లు, పండ్లు కాకుండా వసతిగృహంలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఉపయోగపడేలా జిల్లా అధికారుల సహకారంతో స్టడీ టేబుల్ను సమకూర్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా చల్లపల్లి ఎస్సీ బాలికల ప్రత్యేక వసతిగృహంలో వాటిని పంపిణీ చేశారు. తహసీల్దార్, ఎంపీడీవోలు మాట్లాడుతూ, విద్యార్థినిలు చిన్నవయసులోనే క్రమశిక్షణ, పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత అలవరచుకోవాలనీ, నేర్చుకునే సామర్థ్యం, ఆరోగ్యం కలిగి ఉండాలనీ, పాజిటివ్ థృక్పధంతో మెలగటం, సెల్ఫోన్కు దూరంగా ఉండి విద్యపైనే దృష్టికేంద్రీకరించాలని సూచిం చారు. కార్యక్రమంలో ఆన్ఐ ఘంటసాల కృష్ణమోహన్, వసతిగృహ సంక్షేమ అధికారిణి కె.లక్ష్మి, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల విధుల బహిష్కరణ జయప్రదం చేయండి.

## మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ పిలుపు.



**మచిలీపట్నం మేజర్ న్యూస్**

సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న పలు సమస్యలపై డిసెంబర్ 9 శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదుల విధుల బహిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని న్యాయవాదుల డిమాండ్లను పరిష్కారం చేయాలని మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ డిమాండ్ చేశారు. గురువారం మచిలీపట్నంలో లంకి శెట్టి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బాలాజీ మాట్లాడుతూ 2025 జులై 23 వ తారీఖున దివంగత న్యాయవాదుల సంతాప కార్యక్రమానికి సమయాన్ని మారుస్తూ ఇచ్చిన రాష్ట్ర హైకోర్టు సర్కులర్ 10/25ను రీకాల్ చేయాలని, జూనియర్ న్యాయవాదులకు న్యాయమిత్ర స్టైపండును ను క్రమం తప్పకుండా ఐదు సంవత్సరాలలోపు ప్రాక్టీస్ ఉన్నవారికి అందజేయాలని రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు కోరుతూ శుక్రవారం విధులు బహిష్కరణకు పిలుపునిచ్చినట్లు బాలాజీ తెలియజేశారు. అర్హులైన నిరుపేద న్యాయవాదులకు ప్రభుత్వ పరంగా ఇళ్ల స్థలాలు కేటాయించాలని బాలాజీ డిమాండ్ చేశారు. జూనియర్ న్యాయవాదులకు లైబ్రరీ కొనుగోలు నిమిత్తం వడ్డీ లేకుండా మూడు లక్షల రూపాయలు రుణాలు మంజూరు చేయాలని కూడా బాలాజీ కోరారు. తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న న్యాయవాదులపై దాడిని నియంత్రణ చేసి న్యాయవాదులకు రక్షణ కల్పించే నిమిత్తం "అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్" ను తక్షణమే ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బాలాజీ కోరారు. గ్వాలియర్ మధ్యప్రదేశ్ లో అడ్వకేట్ అనిల్ మిశ్రా మోహిత్ శర్మ పై జరిగిన దాడిని ఖండిస్తూ నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని ఆంధ్రప్రదేశ్ బార్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు కి స్పందిస్తూ కృష్ణాజిల్లాలోని 11 బార్ అసోసియేషన్ లకు చెందిన 6000 మంది న్యాయవాదులు శుక్రవారం విధులు బహిష్కరించి తమ నిరసన కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని బాలాజీ తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తక్షణమే జోక్యం చేసుకొని న్యాయవాదులు సమస్యలను పరిష్కరించాలని బాలాజీ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడపా మురళి కూడా పాల్గొన్నారు

## పట్టణ ప్రాంతాల్లో వ్యర్థపదార్థాలను,ఎప్పటికప్పుడు తొలగించడంతోపాటు పారిశుధ్యం

# సజావుగా జరిగేలా చూడాలి



**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్**

పట్టణ ప్రాంతాల్లో వ్యర్థపదార్థాలను ఎప్పటికప్పుడు తొలగించడంతోపాటు పారిశుధ్యం సజావుగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మునిసిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ కమిషనర్లతో జిల్లా స్థాయి జాతీయ హరిత ట్రిబ్యునల్ పర్యవేక్షణ సమావేశం నిర్వహించి మున్సిపాలిటీ వారీగా సమీక్షించారు. ప్రతిరోజు తెల్లవారుజామున పట్టణంలో పర్యటిస్తూ పారిశుధ్య ఏర్పాట్లు గమనిస్తున్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు క్షేత్రస్థాయిలో తడి చెత్త, పొడి చెత్త వేరు చేస్తున్నారా లేదా వ్యర్థాలతో కాంపోస్టు ఎరువు తయారు చేస్తున్నారా లేదా అని విచారించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ హరిత ట్రిబునల్ ఆదేశాల మేరకు ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని అన్ని పట్టణ ప్రాంతాల్లో ఘన వ్యర్థ పదార్థాలను సజావుగా నిర్వహించాలన్నారు. వాయు కాలుష్యం లేకుండా ఎప్పటికప్పుడు చెత్త చెదరాలను తొలగించాలన్నారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో మొదటి దశలో ఒప్పందం ప్రకారం 65,861 మెట్రిక్ టన్నుల లెగసి వ్యర్థాలకు గాను 61,107 మెట్రిక్ టన్నుల వ్యర్థాలను వివిధ రకాలుగా వేరుపరిచే ప్రక్రియ పూర్తయిందని ప్రజారోగ్య శాఖ ఈ ఈ ప్రవీణ్ కలెక్టర్కు వివరించారు. అలాగే గుడివాడ మున్సిపాలిటీలో 42,953 మెట్రిక్ టన్నుల వ్యర్థాలకు గాను 23,620 మెట్రిక్ టన్నులు వ్యర్థాలను వివిధ రకాలుగా వేరుపరిచే ప్రక్రియ పూర్తయిందన్నారు. పెడన, ఉయ్యూరు పట్టణాల్లో ఇంకా మొదలు కాలేదన్నారు. దీంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూవచ్చే సమావేశానికి వెండార్లను కూడా పిలవాలని సూచిస్తూ వెంటనే ఆ వెండార్లతో మాట్లాడి పెడన ఉయ్యూరులలో ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా వ్యర్థాల నిర్వహణ ప్రక్రియ మొదలు పెట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మచిలీపట్నం, గుడివాడ ఉయ్యూరు, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు సిహెచ్ బాపిరాజు, మనోహర్, రామారావు, నజీర్ పలువురు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీకాకుళం పరిసర గ్రామాలలో జింగిల్ క్లియరెన్స్

## - సర్పంచ్ ముప్ప నేని రవిప్రసాద్



**ఘంటసాల, మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని శ్రీకాకుళంలో సర్పంచ్ ఆధ్వర్యంలో కార్యదర్శి కే నాగ నాంచారమ్మ శ్రీకాకుళం పరిసర గ్రామాలలో క్లియరెన్స్ విజయవంతంగా నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ పర్యావరణం పచ్చదనంగా ఉండాలని ప్రకృతి అందరికీ సమృద్ధి ఆక్సిజన్, సహజసిద్ధమైన వాతావరణం అందించాల అంటే చుట్టుపక్కల ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పంచాయతీ పరిధిలో ఉన్న సూరపనేని వారి పాలెం, వీరమాచినేని వారి పాలెం, శ్రీకాకుళం చుట్టుపక్కల ఉన్న ప్రజలందరూ చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజలందరికీ అవగాహన కల్పించి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని సెక్రటరీ కె నాగ నాంచారమ్మ తెలియజేశారు. వీరిద్దరి సమక్షంలో శ్రీకాకుళం కరకట్ట పై ఉన్న జంగల్ క్లియరెన్స్ను సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. గ్రామ అభివృద్ధి చెందాలంటే గ్రామంలోని ప్రజలందరిలో ఈ జంగిల్ క్లియరెన్స్ పట్ల అవగాహన కల్పించి ప్రజలందరూ ఎవరికి వారే ముందుకు వచ్చి తమ వంతు పాత్ర పోషించాలని ప్రజలను గ్రామ సర్పంచ్ ముప్పనేని రవి ప్రసాద్ తెలియజేశారు. గ్రామ సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ధనుర్మాసాన్ని పురస్కరించుకుని జగన్నాధుడికి సేవలు

**మచిలీపట్నం మేజర్ న్యూస్**



గురువారం జగన్నాధపురంలోని జగన్నాధ స్వామిదేవాలయంలో స్వామివారి మూలనామాన్ని జపిస్తూ సుదర్శన హోమం,లక్షతులసి దళ పూజ చైర్మన్ గంపల దుర్గాభవాని కృష్ణ దంపతులచేత వేద పండితులు నిర్వహించారు ట్రస్ట్ సభ్యులు భక్తులు ఆలయఅర్చకుల సమక్షంలో అత్యంత వైభవంగా వేద పండితుల మంత్రోచ్చారణలతోభక్తజన కోటి శరణు ఘోషలతోసనాతన ధర్మాన్ని హైందవ సంస్కృతిని ఆచరిస్తూ ఆగమ శాస్త్రం ప్రకారం హోమాలు,లక్ష తులసీదళ పూజలు నిర్వహించారు. జగన్నాథ స్వామి సేవలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డంరాజు పాల్గొని స్వామి ఆశీస్సులు తీసుకున్నారుఅనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డంరాజు పినిశెట్టి వేణు,గంపల కృష్ణ, మాదిరెడ్డి అంజిబాబు, మాదిరెడ్డి బాబాట్రస్ట్ సభ్యులు బట్రాజు మహాలక్ష్మి, సత్యవాణి, సత్య కుమారి, సత్యనారాయణ, ఫణీంద్ర, అగస్త్రీశ్వరరావు, మిధున వ్యాస్ భక్తులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సత్సంకల్పసిద్ధి



**ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**

**హనుమాన్ జంక్షన్, మేజర్ న్యూస్ :**

గన్నవరం నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బాపులపాడు మండలం తిప్పనగుంట గ్రామంలో పీఏసీఎస్ చైర్మన్ మాదాల శ్రీనివాసరావు భార్గవి దంపతుల ఆధ్వర్యంలో, అర్చకులు కార్తీక్ శర్మ పర్యవేక్షణలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన గణపతి శాంతి హోమం మరియు రుద్రాభిషేక హోమం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. భక్తిభావం వల్ల మనిషికి మానసిక ప్రశాంతత లభిస్తుందని, సమాజంలో సానుకూల మార్పులు రావడానికి ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరమని తెలిపారు. గన్నవరం నియోజకవర్గం అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు సాగాలని, ప్రజలందరూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా శాంతి భద్రతలతో జీవించేలా భగవంతుని కృప ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పలువురు టీడీపీ నాయకులు, పీఏసీఎస్ చైర్మన్లు, పార్టీ ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# బాబూరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన అనిల్ కుమార్

**తోట్లవల్లూరు మేజర్ న్యూస్**

మండల పరిధిలోని చాగంటిపాడు గ్రామంలో నిమ్మకూరి బాబూరావు కొద్దిరోజుల క్రితం మరణించగా గురువారం సాయంత్రం పామర్రు మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి యోగ క్షేమాలు తెలుసుకొని ధైర్యం చెప్పి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ తో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పడవల రేవు సెంటర్‌లో మొక్కలు పంపిణీ

## మొక్కల పెంపకంపై అవగాహన కల్పించిన డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తూర్పు నియోజకవర్గ 15వ డివిజన్ రామలింగేశ్వర నగర్ 68/69వ సచివాలయం పరిధిలో పడవల రేవు సెంటర్‌లో మొక్కలు పంపిణీ నిర్వహించారు. మొక్కల పంపిణీలో భాగంగా జామ, మామిడి, నిమ్మ మొదలగు పండ్ల మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయవాడ నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ పాల్గొని వచ్చిన ప్రజలందరికీ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వ హించిన అవగాహనా సదస్సులో ప్రసంగిస్తూ మొక్కలు పెంచడం వలన పీల్చే గాలిలో ఆక్సీజన్ లభిస్తుంది. వాతావరణం కాలుష్యం బారిన పడకుండా కాపాడుతాయని మొక్కలు మంచి నీడనిస్తాయి,అలాగే పండ్ల మొక్కలను పెంచడంవలన ఖర్చులేకుండా ఆరోగ్యావంతమైన ఫలాలను ఆస్వాదించవచ్చునని తెలిపారు. సునామి వంటి ప్రకృతి వైపరీత్యాలు కలిగినప్పుడు మొక్కలు ఏ విధంగా సునామీ ప్రభావాన్ని అడ్డుకున్నది తెలియజేసారు. ఈ కార్యక్రమంలో 15వ డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, మొక్కలు సూపర్వైజర్ ప్రకాష్, మేస్త్రి దుర్గారావు,శానిటరీ సెక్రటరీలు, అనిత, రజిని, సుమలత, ఉష, పారిశుభ కార్మికులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# చిచ్చరపిడుగు వరుణవి ఆటపాటలకు ముగ్ధులైన మెగాస్టార్..



### జీ తెలుగు సరిగమప లిటిల్ ఛాంప్స్ గ్రాండ్ ఫినాలే ఈ శనివారం రాత్రి 9 గంటలకు!

**అమరావతి, జనవరి 07, 2026:** బుల్లితెరపై అత్యంత ప్రజాదరణ పొందిన జీ తెలుగు సింగింగ్ రియాలిటీ షో 'సరిగమప లిటిల్ చాంప్స్' తుది అంకానికి చేరుకుంది. ఈ మెగా గ్రాండ్ ఫినాలే జనవరి 10 (శనివారం) రాత్రి 9 గంటలకు ప్రసారం కానుంది. ఈ సందర్భంగా విడుదలైన ప్రోమోలో మెగాస్టార్ చిరంజీవి అద్భుత ప్రతిభతో ఆకట్టుకుంటున్న చిన్నారి వరుణవిని కలిసి ఆశీర్వదించారు. షో ఆరంభం నుంచీ తన గాత్రంతోనే కాకుండా బుజ్జిబుజ్జి మాటలతో ఎందరో అభిమానులను సంపాదించుకుంది వరుణవి. తన ముద్దుముద్దు మాటలతో, అద్భుతమైన గాత్రంతో మెగాస్టార్ చిరంజీవిని కూడా ఫిదా చేసింది. ముఖ్యంగా 'ఏం పిల్లో.. నీ ముక్కు మీద కోపం' అంటూ ఈ చిన్నారి పాడిన తీరుకు మెగాస్టార్ ముగ్ధులయ్యారు. వరుణవి ప్రతిభను చూసి ఆశ్చర్యపోయిన ఆయన, ఆమె భవిష్యత్తు బాధ్యతను, అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను తాను అందిస్తానని ఆమె తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. వరుణవి ప్రతిభను కొనియాడుతూ, ఆశీస్సులు అందజేశారు. ఈ అపురూప కలయికలో సరిగమప లిటిల్ చాంప్స్ కార్యక్రమాన్ని హోస్ట్ చేస్తున్న యాంకర్ సుధీర్, జడ్జీలుగా వ్యవహరిస్తున్న దర్శకుడు అనిల్ రావిపూడి, సినీ గేయ రచయిత అనంత్ శ్రీరామ్, వరుణవి తల్లిదండ్రులు పాల్గొన్నారు. చిన్నారి వరుణవి చిరంజీవితో కలిసి చేసిన అల్లరి మిస్ కాకుండా ఈ శనివారం రాత్రి 9 గంటలకు జీ తెలుగులో ప్రసారమయ్యే సరిగమప లిటిల్ చాంప్స్ గ్రాండ్ ఫినాలేలో చూసేయండి. ఈ సీజన్ టైటిల్ పోరులో ఎవరు గెలవనున్నారో తెలుసుకోండి! అంతేకాదు, ఆదివారం సాయంత్రం 6 గంటలకు జీ తెలుగు అందిస్తున్న సంక్రాంతి స్పెషల్ 'సంక్రాంతి అల్లుళ్లు పండగకి వస్తున్నారు' ఈవెంట్ ప్రసారం కానుంది. ఈ వారాంతం జీ తెలుగు అందిస్తున్న వినోదాన్ని మీరూ మిస్ కాకుండా చూడండి!

# హిమాలయ బేబీకేర్ కొత్త డీవీసీ ఆవిష్కరణ

## శిశువుల తొలి శీతాకాలానికి భరోసా 'హమ్ హోనే హీ నహీ దేంగే'

**విజయవాడ, జనవరి 8, మేజర్ న్యూస్ :** భారతదేశంలో అత్యంత నమ్మకమైన హిమాలయ బేబీకేర్ శిశువుల తొలి శీతాకాలంలో తల్లుల సహజ ఆందోళనను హృద్యంగా ప్రతిబింబించే కొత్త డిజిటల్ వీడియో కమర్షియల్ (డీవీసీ)ని ఆవిష్కరించింది. చలికాలంలో చల్లని, పొడి వాతావరణ నేపథ్యంతో రూపొందించిన ఈ ప్రచార చిత్రం తల్లిదండ్రులు తమ బిడ్డ మృదువైన చెంపలు, సున్నితమైన చర్మాన్ని ఎలా కాపాడుకుంటారో భావోద్వేగంగా చూపిస్తుంది. ఈ డిజిటల్ వీడియో కమర్షియల్లో కఠినమైన శీతాకాల గాలి తన బిడ్డ సున్నితమైన చర్మాన్ని ముఖ్యంగా ముద్దు ముద్దుగా ఉన్న చెంపలను చూస్తూ తల్లి ఆందోళనతో కథ మొదలవుతుంది. ఆ ఆందోళనకు ఆప్యాయతతో, నమ్మకంతో స్పందిస్తూ.. భయం నుంచి ధైర్యంగా వైపు మళ్ళుతుంది. చివరికి ఆమె ఒక బలమైన హామీ ఇస్తుంది. 'హమ్ హోనే హీ నహీ దేంగే అంటే ఎంత కఠినమైన వాతావరణం అయినా తన బిడ్డ చెంపలు మృదువుగానే ఉంటాయని ఇచ్చే ఒక భరోసా. భావోద్వేగాలు, రోజు వారీ జీవితానికి దగ్గరగా సహజత్వంతో రూపొందించిన ఈ చిత్రం హిమాలయ జెంటిల్ బేబీ లోషన్, జెంటిల్ బేబీ క్రీమ్ శిశువుల కోసం శీతాకాలంలో అవసరమైన ఉత్పత్తులు అన్న విషయాన్ని మరింత బలంగా చూపిస్తుంది. చర్మానికి అనుకూలమైన పీహెచ్ 5.5తో, పెంటా మాయిశ్చర్ లాక్ ఫార్ములేషన్ శక్తితో రూపొందిన హిమాలయ జెంటిల్ బేబీ లోషన్, క్రీమ్ చలికాలంలో శిశువుల సున్నితమైన చర్మాన్ని తేమపరచి, చర్మ రక్షణ పొరను కాపాడడంలో సహాయపడుతుందని ఈ క్యాంపెయిన్ చెప్తుంది. తల్లిదండ్రులకు పిల్లలపై ఉండే ప్రేమను శాస్త్రీయ ఆధారాలతో కూడిన భరోసాతో ఈ డీవీసీ తమ బిడ్డ తొలి శీతాకాలాన్ని ఎదుర్కొంటున్న తల్లిదండ్రులకు హిమాలయ బేబీకేర్ ఒక నమ్మదగిన భాగస్వామి అనే విషయాన్ని మరోసారి స్పష్టం చేస్తుంది. ఈ సందర్భంగా హిమాలయ వెల్‌నెస్ కంపెనీ బేబీకేర్ డైరెక్టర్ ఎన్వీ చక్రవర్తి మాట్లాడుతూ ఒక బిడ్డకు వచ్చే తొలి





శీతాకాలం తల్లిదండ్రులలో ఎన్నో సందేహాలు, ఆందోళనలు కలిగిస్తాయన్నారు. ఈ డీవీసీ తల్లిదండ్రుల మనస్సులో ఉన్న భావోద్వేగాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు. తమ బిడ్డకు చిన్నపాటి అసౌకర్యం కూడా కలగకూడదని కోరుకునే తపనను ఇది ప్రతిఫలిస్తుందని పేర్కొన్నారు. ఈ క్యాంపెయిన్ ద్వారా నెంబర్ వన్ డాక్టర్లు సూచించే బ్రాండ్ హిమాలయ బేబీకేర్ తల్లిదండ్రులకు ఒక నమ్మదగిన భాగస్వామిగా నిలుస్తుందని భరోసా ఇవ్వాలనుకుంటున్నామని తెలిపారు. శిశువుల చర్మం మృదువుగా, పోషణతో, శీతాకాలానికి సిద్ధంగా ఉండేలా మా జెంటిల్ ఫార్ములేషన్లు రూపొందించబడ్డాయని పేర్కొన్నారు. భావోద్వేగాలకు ప్రాధాన్యం ఇచ్చిన కథన శైలితో ఉత్పత్తుల విశ్వసనీయతను బలంగా ప్రతిబింబించే ఈ క్యాంపెయిన్ తల్లిదండ్రులతో హిమాలయ బేబీకేర్ కు ఉన్న అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. తల్లులు నమ్మే, శిశువులు ప్రేమించే బ్రాండ్ అనే తన ప్రత్యేక గుర్తింపును మరింత పటిష్టం చేస్తూ.. శిశువుల తొలి శీతాకాలానికి మాత్రమే కాకుండా భవిష్యత్తు అంతటా మృదువైన, సురక్షితమైన, ప్రభావవంతమైన సంరక్షణ హామీని ఇస్తుందన్నారు. డీవీసీ లింక్ https://youtu.be/FjvoJwXpLdk

## నూర్బాష్/.. దూదేకుల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** నూర్బాష్/.. దూదేకుల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం అని ఏపీ నూర్బాషా/దూదేకుల కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మైలమూరి పీరుబాబు అన్నారు. విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సీట్ కె.నాగుల్ మీరాకి, ఏలూరు మేయర్‌గా నూర్జహాన్‌కి, అనంతపురం జిల్లా పరిషత్ చైర్మన్‌గా చమన్ సాబ్‌కి అవకాశం కల్పించింది టీడీపీపార్టీ యే అని, కార్పొరేటర్ లు సర్పంచులు, ఎంపీటీసీ, జిల్లా పరిషత్ మెంబెర్స్‌గా అవకాశం కల్పించింది టీడీపీ పార్టీయే అని... అలాగే పాదయాత్రలో లోకేశ్ బాబు దూదేకులను చట్ట సభలో అవకాశం కల్పిస్తాం అని చెప్పియున్నారు. త్వరలో చట్ట సభలలో అవకాశం కల్పిస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు. ఏపీ నూర్బాష్/ దూదేకుల వెల్ఫర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్‌ను స్వతంత్ర ఆర్థిక సంస్థగా పేర్కొంటూ.. నూర్బాష/దూదేకుల కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌గా అవకాశం కల్పిస్తూ జీవో విడుదల చేసినందుకు ఇందుకు అవకాశం కల్పించిన నారా చంద్రబాబు నాయుడుకి, లోకేష్ బాబుకి, ఇందుకు కృషి చేసిన చైర్మన్ నాగూల్ మీరాకి, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని ఏపీ నూర్బాషా దూదేకుల కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మైలమూరి పీరుబాబు అన్నారు.

## విద్యుత్ శాఖలో పనిచేస్తున్న బీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

### బీసీ సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షులు ఆర్. కృష్ణయ్య



**విజయవాడ మేజర్ న్యూస్ :** విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షులు ఆర్. కృష్ణయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ శాఖలో పని చేస్తున్న బిసి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేసారు. పీఆర్సీ, డీఏ పెంపు, తదితర అంశాలను క్యాబినెట్లో ఆమోదం తెలిపేలా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జి.కె వీరభద్రయ్య, కార్యదర్శి ముప్పసాని రామకృష్ణ లు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా బిసి ఉద్యోగుల డిమాండ్లు అలాగే ఉన్నాయని.. అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు తమ పట్ల సానుకూలంగా స్పందించి పదోన్నతులు, డీఏ పెంపు, పీఆర్సీ అందించాలని కోరారు.

## ప్రపంచంలోనే మొట్టమొదటి 130 అంగుళాల మైక్రోఆర్జీబి టీవీని ఆవిష్కరించిన శాంసంగ్



**విజయవాడ మేజర్ న్యూస్ :** సిఈఎస్ 2026లో ప్రపంచంలోనే మొట్టమొదటి 130 అంగుళాల మైక్రో ఆర్జీబి టీవీని శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ఆవిష్కరించింది. ఇది ఇప్పటివరకు శాంసంగ్ రూపొందించిన అతిపెద్ద మైక్రో ఆర్జీబి డిస్‌ప్లే మాత్రమే కాదు.. అల్ట్రా-ప్రీమియం డిస్‌ప్లేల కోసం ఒక సాహసోపేతమైన కొత్త డిజైన్ దిశను సూచిస్తుంది. మైక్రో ఆర్జీబి అనేది తమ పిక్చర్ క్వాలిటీ ఆవిష్కరణలో అత్యున్నత శిఖరం. కొత్త 130 అంగుళాల మోడల్ ఆ దార్శనికతను మరింత ముందుకు తీసుకువెళుతుందని శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ విజువల్ డిస్‌ప్లే బిజినెస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ హన్ లీ ఈ సందర్భంగా అన్నారు. ఒక దశాబ్దం క్రితం తాము పరిచయం చేసిన ఒరిజినల్ డిజైన్ ఫిలాసఫీకి తిరిగి జీవం పోస్తున్నామని పేర్కొన్నారు. కొత్త తరానికి తగిన సాంకేతికతతో ఇంజనీరింగ్ చేయబడిన ఒక అద్భుతమైన ప్రీమియం డిస్‌ప్లేను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ మైక్రో ఆర్జీబి టీవీ భారీ పరిమాణం, నెక్స్ట్ జనరేషన్ కలర్ టెక్నాలజీ, అద్భుతమైన డిజైన్... ఇంజనీరింగ్ శ్రేష్ఠత, ప్రీమియం సౌందర్యం కలయికలో శాంసంగ్ సుదీర్ఘ నాయకత్వాన్ని ప్రతిబింబిస్తాయి. ఒకభారీ ఫ్రేమ్, మెరుగైన ఆడియో పనితీరుతో... ఈ 130 అంగుళాల డిస్‌ప్లే కేవలం ఒక టెలివిజన్‌లా కాకుండా, గదిని దృశ్యమానంగా విస్తరించే ఒక విశాలమైన, లీనమయ్యే విండోలా కనిపించేలా ఉద్దేశపూర్వకంగా రూపొందించబడింది.

# కామ్రేడ్ బొగ్గవరపు వెంకటేశ్వర్లు విజ్ఞాన కేంద్రం ప్రారంభం




**వత్సవాయి జనవరి 8 మేజర్ న్యూస్:**
దాతల సహకారం మరువలేనిదిసమాజానికి సేవ చేసిన వారు ఎన్నటికీ మరిచిపోయారని విజ్ఞాన కేంద్రాల రాష్ట్ర సమన్వయకర్త పిన్నమనేని మురళి కృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రమైన వత్సవాయిలో వేములనర్వ రోడ్లో అన్నపూర్ణ కాన్వెంట్ దగ్గర నూతనంగా నిర్మించిన కామ్రేడ్ బొగ్గవరపు వెంకటేశ్వర్లు విజ్ఞాన కేంద్రం( బి వి వి కే) నూప్రారంభించారు. ఈ కార్యక్రమం నాకు ముందుగా విజ్ఞాన కేంద్రం చైర్మన్ చిరుమామిళ్ల హనుమంతరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కామ్రేడ్ బొగ్గవరపు వెంకటేశ్వర్లు చిత్రపటానికి బత్తిన హనుమంతరావు పూలమాల వేసిన వాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్షాల కోసం పార్టీ అభివృద్ధికి, కార్మికుల కోసం నిరాడంబరంగా పని చేసిన వ్యక్తి కామ్రేడ్ బొగ్గవరపు వెంకటేశ్వర్లు అని అన్నారు. ప్రతి గ్రామానికి ఒక విజ్ఞాన కేంద్రం అవసరమని అన్నారు కేంద్రాల వలన కార్మికులకి అన్ని వర్గాల వారికి, రైతులకి, కౌలు రైతులకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు, విజ్ఞానం, సాంస్కృతిక కార్యక్రమాలు, కంప్యూటర్ శిక్షణ తదితర కార్యక్రమాలు ఈ విజ్ఞాన కేంద్రాశీ ద్వారా నిర్వహించాలని అన్నారు. ప్రజలకి రైతులకి ఆర్థిక స్వాతంత్రం కావాలన్నారు అమెరికా అధ్యక్షుడు ట్రంపు భారతదేశంలో 50 శాతం సుఖం వేశారని అన్నారు. ఇలాంటి దేశ విదేశాల జరుగుతున్న పరిణామాలు చర్చించుకోవాలంటే విజ్ఞాన కేంద్రాల ద్వారా కూర్చొని చర్చించుకోవాలని అన్నారు. అప్పుడే ప్రజల్లోకి ప్రజా సమస్యలు, ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న విషయాలను ప్రజల లోకి వెళ్తాయని అన్నారు. ఈ విజ్ఞాన కేంద్రాలు అన్ని రంగాలలో ప్రజలకి ఉపయోగపడేలా ఉండాలని తెలిపారు. వచ్చే సంవత్సరం బాలల దినోత్సవం వత్సవాయి మండల విజ్ఞాన కేంద్రంలో జరగాలని సూచించారు. పిల్లల శక్తి సామర్థ్యాలు తెలివితేటలు, నైపుణ్యం, వారి వద్ద నుండి బయటకు తీయాలని వారిలో ఉన్న ఆత్మస్థైర్యాన్ని నింపాలని తెలిపారు. అదేవిధంగా సైన్స్ సెంటర్లు కూడా ఏర్పాటు చేయాలన్నారు బాలికల్లో ఉన్న బా బయటికి అన్నారు. మూఢనమ్మకాలను పారద్రోయాలని అన్నారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా చారు. కుల మతాలు బేధాలు లేకుండా పనిచేయాలని అన్నారు. నేటి యువత డ్రగ్స్ కు, సెల్ ఫోన్ బారిన పడకుండా దూరంగా ఉండాలని తెలిపారు. మంచి మంచి కార్యక్రమాలు విజ్ఞాన కేంద్రాల ద్వారా ఏర్పాటు చేయాలని కోరారు. భారత దేశం చాలా సంపదవంతమైన దేశమని అన్నారు అన్ని రంగాల్లో జరుగుతున్న పెట్టుబడిదారులు కోటీశ్వరుల చేతుల్లోకి వచ్చిందన్నారు. విజ్ఞాన కేంద్రం అంటే విద్యార్థులకు విజ్ఞానం పంచటం అని సిఐ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డివి కృష్ణ అన్నారు. విజ్ఞాన విజ్ఞాన కేంద్రంలో బాల బాలికలకు, ఉద్యోగులకు, యువతకు, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, ఆశా వర్కర్లకు కేంద్రంగా ఉండాలని అన్నారు. కోవిటి సమయంలో తల్లిదండ్రులను వదిలేస్తే కోవిడ్ బారిన పడిన వారికి వైద్య సేవలు విజ్ఞాన కేంద్రాలు ద్వారా అందించామని అన్నారు. 200 మంది మృతులకు అందజేశామని తెలిపారు. విజ్ఞాన కేంద్రానికి ఇచ్చిన ప్రతి రూపాయి సద్వినియోగం అవుతుందని తెలిపారు. ప్రజా సమస్యల కేంద్రంగా విజ్ఞాన కేంద్రం ఉండాలని తెలిపారు. స్థల దాతలను పులిపాటి చంద్రశేఖర్ సతీమణి పుష్పలతను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బొగ్గవరపు వెంకట రాజారావు, మండే పూడి చంద్రశేఖర్, బి .రాము, బత్తిన హనుమంతరావు, ట్రస్ట్ చైర్మన్ చిరుమామిళ్ల హనుమంతరావు, తమ్మినేని రమేష్, తమ్మినేని రాంబాబు , కంచర్ల కొండయ్య, బిల్లా విశ్వనాథం, కర్నాటి వెంకట సూర్య ప్రకాష్ రావు, దారెల్లి చిరంజీవి, మన్నె బాలకృష్ణ, కొంగర వెంకటేశ్వర్లు,న్యాయవాదులు జజ్జవరపు వెంకటరావు, దాసరి నాగేశ్వరరావు, శ్రీను, ఇతరులు పాల్గొన్నారు.



# సిపిఎం సీనియర్ నాయకులు వీర రాఘవయ్య మృతి.

**మొవ్వ మేజర్ న్యూస్:**



సిపిఎం పార్టీ మండల సీనియర్ సభ్యులు చలాది వీరరాఘవయ్య (102) బుధవారం రాత్రి ఆయన స్వగ్రామం మొవ్వపాలెం లో మృతి చెందారు. ఆయన సుదీర్ఘకాలంగా పార్టీలో ఉంటూ ప్రజా సమస్యల కోసం నిరంతరం పనిచేశారు. గుంటూరు బాపన్నయ్య, పాటూరు రామయ్య తో కలిసి వారి ఎన్నికల గెలుపు కోసం కృషిచేసి అప్పటి శాసనసభ్యులు పాటూరు రామయ్య ద్వారా గ్రామంలో ఉన్న ప్రజా సమస్యల కోసం పాటుపడ్డారు. వీర రాఘవయ్య ఆయన భార్య ఎర్రజెండా నీడలోనే ఉంటూ చనిపోవడం జరిగింది. రాఘవయ్య కు ముగ్గురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. మండల పార్టీ నాయకులు రాఘ వయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. భౌతిక కాయం సందర్శించిన వారిలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శీలం నారాయణరావు, సీనియర్ నాయకులు మద్దుల బసవయ్య, మండల కమిటీ సభ్యులు బొల్లా సుబ్రహ్మణ్యం, ఉప్పలపు వెంకటాద్రి, చేబ్రోలు బసవపూర్ణ, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, సిఐటియు నాయకురాలు చలమలశెట్టి అమ్మాజీ, కౌలురైతు నాయకులు వడ్డీ వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# సేవలోనే సంతృప్తి, ఆనందం దాగి ఉన్నాయి.

## సంకాబత్తుల వెంకట్.

**గన్నవరం, జనవరి 8, మేజర్ న్యూస్.**
ధనం, హోదా కంటే సేవే గొప్ప సంపదని, ఒకరికి సహాయం చేసినప్పుడే జీవితానికి నిజమైన అర్థం లభిస్తుందని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ అన్నారు. మనకు చేతనైనంతలో ఇంకొకరి బాధను తీరుస్తే అదే నిజమైన మానవత్వమని ఆయన పేర్కొన్నారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం దావాజిగూడెంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రంలో గురువారం వెంకట్ జన్మదినోత్సవాన్ని మానసిక దివ్యాంగుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ, భగవంతుడి ఆశీస్సులతో సమాజానికి సేవ చేసే భాగ్యం లభించిందని, సామాజిక బాధ్యతతో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ, పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, విద్యార్థులకు తమ సంస్థ అండగా నిలుస్తోందని అవసర సమయంలో రక్తదానం ద్వారా కూడా సహాయం అందిస్తున్నామని వెంకట్ వివరించారు. గన్నవరం ప్రాంతంలో మానసిక దివ్యాంగుల కోసం స్పందన మానసిక వికాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి, ఉచితంగా విద్య, వైద్య, రవాణా, భోజన సౌకర్యాలు అందిస్తున్నామని వెంకట్ తెలిపారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ, విజయవాడ బుడమేరు వరద బాధితులకు సహాయంగా నిలిచిన విషయాన్ని వెంకటి గుర్తు చేశారు. ఈ సమాజం మనకు ఎంతో ఇచ్చిందని, దానిలో కొంతైనా తిరిగి సమాజానికి ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వెంకట్ అన్నారు. సమాజ సేవ చేసే అవకాశం లభించడం తన పూర్వజన్మ సుకృతమని, ఇంకా మరిన్ని సేవలు చేసే భాగ్యం కలగాలని భగవంతుని వెంకట్ కోరారు. అనంతరం స్పందన కేంద్రంలోని పిల్లలకు మిఠాయిలు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ సిబ్బంది పాల్గొన్నారు.




# కోడి కత్తుల శిబిరంపై ఎస్.ఐ దాడి

**మొవ్వ మేజర్ న్యూస్:**
మండల పరిధిలోని అయ్యంకి గ్రామ శివారులో కోడి కత్తులు తయారు చేసే శిబిరంపై కూచిపూడి ఎస్.ఐ పి.శిరీష తన సిబ్బందితో దాడి చేసి కోడి కత్తులను తయారుచేసే ఐదుగురు వ్యక్తులతో పాటు, కత్తులకు పదును పెట్టే ఐదు మిషన్లు, 421 కత్తులను స్వాధీనం చేసుకున్నట్లు పామర్రు సీఐ వి.సుభాకర్ తెలిపారు. గురువారం కూచిపూడి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సి.ఐ మాట్లాడుతూ ఘంటసాల మండలం మల్లాయిచిట్టూర్పు గ్రామానికి చెందిన చోరగుడి శివ నాగరాజు పెడసనగల్లు గ్రామంలో నివాసం ఉంటూ అయ్యంకి గ్రామ శివారు కొత్త కాలనీలో ఓ షెడ్డుని అద్దెకు తీసుకుని కోడి కత్తులు తయారు చేయడంతో పాటు కోడి కత్తులకు పదును పెట్టే శిబిరం ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. కూచిపూడి ఎస్.ఐ శిరీష కు వచ్చిన రహస్య సమాచారం మేరకు శిబిరంపై తనసిబ్బందితో దాడి చేయగా ఈ దాడిలో చోరగుడి.శివ నాగరాజు, చోరగుడి.రమేష్, మట్టా.సురేంద్ర, పరంగి. అయ్యప్ప స్వామి, కొడాలి. కిషోర్ లతో పాటు కోడి కత్తులకు పదును పెట్టే ఐదు మిషన్లు,421 కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఐదుగురు నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వ్యక్తులు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంక్రాంతి సంబరాల ముసుగులో కోడి పందాలు, జూదం, చిత్తులాట, గుండాట, నంబరు పందాలు వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తుల సమాచారం 9440796473, 08671-252333 ఫోన్ నెంబర్లకు తెలియచేయగలరని సమాచారం ఇచ్చిన వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచబడుతుందని సీఐ సుభాకర్ తెలిపారు. సమావేశంలో ఎస్ఐ శిరీష, హెడ్ కానిస్టేబుల్ రమేష్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామీణ ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



**చల్లపల్లి మేజర్ న్యూస్**

నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు నిర్మిస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. గురువారం చల్లపల్లి మండలం పాగోలులోని ఇందిరమ్మ కాలనీలో వీఆర్ఓ కార్యాలయం పక్కన నూతన గ్రామీణ ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ శంకుస్థాపన చేశారు. 15వ ఫైనాన్స్ కమిషన్ హెల్త్ గ్రాంట్స్ నిధులు రూ.36 లక్షలతో ఈ పనులు చేపట్టారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే భూమిపూజ చేసి, శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య మిషన్, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్, 15వ ఫైనాన్స్ కమిషన్ హెల్త్ గ్రాంట్స్ నిధులతో గ్రామాల్లో నూతన ఆరోగ్య కేంద్రాల నిర్మాణం, అసంపూర్తి భవనాల పనుల పూర్తి చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు మోర్ల రాంబాబు, ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, ఎంపీపీ కోట విజయరాధిక, ఎంపీటీసీ సభ్యులు మేకా సత్యనారాయణ ప్రసాద్ (బంగారుబాబు), చల్లపల్లి ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నాని), పీఏసీఎస్ చైర్మన్ గుత్తికొండ వంశీకృష్ణ, టీడీపీ క్లస్టర్ మల్లంపల్లి శివరామకృష్ణ, జనసేన నాయకులు గంగిశెట్టి బాబూరాజేంద్ర, పంచాయతీరాజ్ శాఖ డీఈఈ పగడాల సురేష్ బాబు, ఏఈఈ బొప్పన శ్రీనివాసరావు, మండల వైద్యాధికారులు డాక్టర్ కే.విజయరావు, డాక్టర్ శివరామకృష్ణ, ఎం.ఎల్.హెచ్.పీ మౌనీషా, ఏఎన్ఎం సుమతి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# సహకార సంఘ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి



**చల్లపల్లి, మేజర్ న్యూస్**

సహకార సంఘాల ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని సీపీఐ, రైతుసంఘం రాష్ట్ర నేత హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ సహకార సంఘాల ఉద్యోగులు చేపట్టిన రిలేనిరాహార దీక్షలకు గురువారం ఆయన మద్దతు పలికారు. చల్లపల్లి కేడీసీసీ బ్యాంకు ఆవరణలో రిలే దీక్షా శిబిరాన్ని బెనర్జీ సందర్శించి మద్దతుగా దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతాంగ అభివృద్ధికీ, గ్రామాల అభ్యుదయానికి సహకార సంఘాలు ప్రధాన పాత్ర వహిస్తాయన్నారు. గ్రామాల్లో సహకార సంఘాలు మూతబడితే యూరియా కోసం రైతులు, బ్యాంకింగ్ సేవలు నిలిచి ప్రజానీకం ఇబ్బందులు పడాల్సివస్తుందనీ, రుణాల రికవరీ సైతం ఆలస్యమవుతుందన్నారు. సహకార ఉద్యోగుల కోర్కెలు న్యాయమైనవనీ పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సొసైటీల్లో పనిచేసే ఉద్యోగుల జీతాలు చాలా తక్కువన్నారు. గ్రామాల్లో సహకార సంఘాలను బలోపేతం చేయాలని చెప్పే ప్రభుత్వం సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని హితవు పలికారు. గ్రాట్యుటీని రూ.5 లక్షలకు పెంచి ఇవ్వాలనీ, 2019 తర్వాత చేరిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలనీ, జీవో 36ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సహకార ఉద్యోగులకు సీపీఐ, రైతుసంఘం తరపున మద్దతు ప్రకటిస్తున్నామనీ, అవసరమైతే తాము సైతం ఒకరోజు దీక్షలో కూర్చుంటామని హామీఇచ్చారు.

# నాంచారయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన కైలే


**పామర్రు మేజర్ న్యూస్**



పామర్రు శివారు కంచర్లవానిపురం (14వ మైలురాయి) వద్దనివాసం ఉంటున్న నందిపు నాంచారయ్య తండ్రి కొద్దిరోజుల క్రితం మరణించగా, ఆ కుటుంబ సభ్యులను మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ తో పాటు మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఆరేపల్లి శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు త్రినాథ్ రెడ్డి, పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలలో పాల్గొన్న దేశం నాయకులు

**పామర్రు మేజర్ న్యూస్**



మండల పరిధిలోని పెరిసేపల్లి కళ్యాణ మండపంలో గురువారం జరిగిన కొలకలూరి దేవదాసు కుమార్తె వివాహ వేడుకలలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సోదరుడు వర్ల చైతన్య, పామర్రు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవదాసు కుమార్తె జ్యోతిని ఆశీర్వదించి, దేవదాసు - అలంకారం దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐవీఎం ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ

**చల్లపల్లి,మేజర్ న్యూస్**




క్రీస్తును ఆరాధించటం కాకుండా క్రీస్తు బోధనలను అనురించి ఆచరణలో చూపుతున్న సేవామూర్తి ఐవీఎం సురేష్ అని ఏపీ అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే డా.మండలి బుద్ధప్రసాద్ అన్నారు. పురిటిగడ్డ ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం గురువారం ఐవీఎం హోమ్లో జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ, అవనిగడ్డ నియోజకవర్గంలో ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ దయార్ద్ర హృదయంతో స్పందించే ఏకైక సేవాసంస్థ వేములపల్లి సురేష్ నిర్వహిస్తున్న ఐవీఎం అన్నారు. మహిళల ఉపాధికోసం కుట్టుమిషన్లు ఇవ్వటం సంతోషమనీ, మహిళలు సద్వినియోగం చేసుకుని వృద్ధిలోకి రావాలని కోరారు.ఐవీఎం డైరెక్టర్ వేములపల్లి సురేష్ మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధికి ప్రాధాన్యత ఇచ్చి సేవలు అందిస్తున్నామనీ, ప్రకృతి వైపరీత్యాల సమయంలోనూ ప్రజలకు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. వక్కలగడ్డ కమలానెహ్రూ మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళలకు ఉపాధి శిక్షణ ఇవ్వగా, శిక్షణ పూర్తిచేసుకున్న 30 మంది మహిళలకు ఐవీఎం ద్వారా కుట్టుమిషన్లు పంపిణీ చేసు న్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఎన్నారై మండవ శేషగిరి, టీడీపీ నేతలు మ ఎమ్మనేని నాని, యార్లగడ్డ శ్రీనివాసరావు, సీపీఐ నేత హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, మహిళా మ ండలి అధ్యక్షురాలు హనుమానుల రాణీకుమారి, ఐవీఎం ప్రతినిధులు వేములపల్లి రోజా, విజయ, సోఫి తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు చెక్కులు, ల్యాప్టాప్ పంపిణీ, నిరుపేదకు నగదు పంపిణీ**

ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు ఫీజుల నిమితం రూ.1.45 లక్షలు, మరో విద్యార్థినికి రూ.40వేల విలువైన ల్యాప్టాప్ను అందించారు. కోడూరులో శ్వాస సంబంధిత సమస్యతో బాధపడుతున్న వ్యక్తి ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్ ఉపయోగించుకునేందుకు జనరేటర్ కొనుగోలు కోసం రూ.50వేలను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చేతులమీదుగా అందచేశారు.

# పమిడిముక్కల విఆర్ఓ శివప్రసాద్ హఠాన్మరణం

**పమిడిముక్కల మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన పమిడిముక్కల గ్రామ రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న కాజ శివప్రసాద్(61) గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. అందరితో కలివిడిగా ఉంటూ ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించే శివప్రసాద్ మృతి చెందడం తీవ్ర బాధాకరమైన విషయం అని పేర్కొంటూ తహసిల్దార్ సిహెచ్.నవీన్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మంటాడలో స్థిర నివాసం ఉంటున్న శివప్రసాద్ కు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. శివ ప్రసాద్ మృతి పట్ల మండలంలోని విఆర్వోలు, గ్రామ సేవకులు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తమ సంతాపాన్ని ప్రకటిస్తూ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# రాధాకృష్ణారెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన కైలే

**పామర్రు మేజర్ న్యూస్**

లపామర్రు టౌన్ లో కొల్లి రాధాకృష్ణారెడ్డి స్వర్గస్తులు కాగా గురువారం మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ కుమార్ తో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



### జిల్లాలో గృహ నిర్మాణం పనులు వేగవంతం చేసి సకాలంలో లబ్బిదారులకు

# బిల్లులు చెల్లించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి...




**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**మచిలీపట్నం మేజర్ న్యూస్**

జిల్లాలో గృహ నిర్మాణం పనులు వేగవంతం చేసి సకాలంలో లబ్బిదారులకు బిల్లులు చెల్లించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో గృహ నిర్మాణం పురోగతిపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 24,133 గృహాలు నిర్మించాలన్నది లక్ష్యం కాగా ఇప్పటివరకు 103 గృహాలు మాత్రమే పూర్తి కావడం సరైంది కాదని అసంతృప్తి వ్యక్తం చేశారు. అసలు సమస్య ఏమిటనీ ప్రశ్నించారు. పైకప్పు స్థాయి ఆర్. ఎల్ లో 1,795 గృహాలు ఉండగా వాటిల్లో కేవలం 19 గృహాలు మాత్రమే రూఫ్ కాస్టింగ్ కు ఆర్ సి వచ్చాయన్నారు. కనీసం పై కప్పు స్థాయి నుండి రూఫ్ క్యాస్టింగ్ స్థాయి వరకు చేయలేక పోతే ఎలా అని ప్రశ్నించారు. ఈ సంవత్సరం మార్చి 31వ తేదీతో ఈ గృహ నిర్మాణ పథకం అంతం అవుతోందని, ఆలోపే అందరూ ప్రత్యేక శ్రద్ధ వహించి గృహ నిర్మాణాలు పూర్తి చేసి బిల్లులను సంబంధిత లబ్ధిదారులకు చెల్లించాలని ఆదేశించారు. లబ్ధిదారులకు బిల్లులు చెల్లించకపోతే అందుకు బాధ్యత సంబంధిత అధికారులే వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అంతేకాకుండా ప్రస్తుతం పనుల కాలంలో పనులు చేయకపోతే ఇంకెప్పుడు చేస్తారని ప్రశ్నించారు. జిల్లాలో 1,015 ఇళ్ల నిర్మాణం ఇంకా మొదలుపెట్టలేదన్నారు. ఇప్పటికీ ఇళ్ల నిర్మాణం ప్రారంభించని వారికి ఆ ఇల్లు అవసరమా లేదా అనే ప్రశ్న తలెత్తుతుందన్నారు. వారికి వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. కేవలం రెండు, మూడు నెలలు మాత్రమే మిగిలాయని ఈ విషయం చాలా తీవ్రంగా పరిగణించి గృహ నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. సిమెంటు, ఇనుము తదితర గృహ నిర్మాణ సామాగ్రిలో ఏమైనా తేడాలు ఉన్న అవకతవకలకు పాల్పడిన బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ అధికారి పోతురాజు ,ప్రత్యేక అధికారులు జడ్పీ డిప్యూటీ సీఈఓ ఆనందకుమార్, డిఎస్ఓ మోహన్ బాబు, పర్యాటక అధికారి రామ లక్ష్మణ్, అగ్నిమాపక అధికారి ఏసురత్నం, ఉపాధి కల్పన అధికారి విక్టర్ బాబు, గృహ నిర్మాణ సంస్థ ఈఈ వెంకటరావు, డి ఎల్ డి ఓ పద్మ, ఎంపీడీవోలు పలువురు డి ఈ ఈ లు, ఏ ఈలు పాల్గొన్నారు.



# విద్యతోనే సమూల మార్పు

### -ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మండల విద్యా శాఖ కార్యాలయం నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన



**ఘంటసాల, మేజర్ న్యూస్ :**

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో విద్యాభివృద్ధికి బాధ్యతగా కృషి చేస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం ఘంటసాలలోని ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో సమగ్ర శిక్ష నిధులు రూ.53లక్షలతో నూతన మండల విద్యా శాఖ కార్యాలయ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల కుటుంబాల్లో విద్యా ప్రగతికి తల్లికి వందనం పథకం ద్వారా నియోజకవర్గంలోని 20,477 మంది విద్యార్థులకు రూ.26.62కోట్లు లబ్ది చేకూర్చినట్లు తెలిపారు. 12,638 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్స్ పథకం ద్వారా యూనిఫామ్, బ్యాగ్, షూలతో కూడిన కిట్స్ అందచేసినట్లు తెలిపారు. రానున్న పదో తరగతి పరీక్షల్లో అవనిగడ్డ నియోజకవర్గంలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో పాడి రైతు గంజి ఏడుకొండలు ఉపాధి హామీ పథకం సబ్సిడీతో నిర్మించుకున్న గోశాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ఎంపీపీ వేమూరి రజని కుమారి, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు, ఎన్ఆర్ఐ ముల్పూరి వెంకట్రావ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, డీసీ చైర్మన్ అయినపూడి భానుప్రకాష్, డీసీ వైస్ చైర్మన్ పరిశే చలపతిరావు, సొసైటీ చైర్మన్ బండి పరాత్పరరావు, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, ఎంపిటీసీ సిద్ధినేని కుమార్ రాజా, కృష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్ వేమూరి సాయి వెంకటరమణ, ఏఎంసీ డైరెక్టర్ కోలపల్లి శ్రీవర్ష, జనసేన మండల అధ్యక్షులు కోన రాజశేఖర్, ఎంపీడీఓ డీ.సుబ్బారావు, ఎంఈఓలు శివశంకర్, మోమిన్, హెచ్ఎం శ్రీరంగవల్లి, ఉపాధి పథకం ఏపీడీ రామ్మోహనరావు, ఏపీఓ రాజ్ కుమార్, జనసేన నాయకులు యార్ల శ్రీకాంత్, ఎస్.వీ.వీ ఆంజనేయులు, కోలపల్లి కిరణ్ పాల్గొన్నారు.



# మహిళ విజేత విజయనగరం

## రెండో స్థానంలో 1 ఇబ్రహీంపట్నం

**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్;**



ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మూలపాడులో జరిగిన మహిళా కబడ్డీ పోటీల్లో హైదరాబాద్ రావి ఫణి యూత్ ఆధ్వర్యంలో జరిగిన కబడ్డీ మహిళ విభాగంలో విజయనగరం జట్టు విజయం సాధించింది. రెండో స్థానంలో నెం1 ఇబ్రహీంపట్నం జట్టు నిలిచింది. విజయనగరం - నెం1 ఇబ్రహీంపట్నం మధ్య జరిగిన ఉత్కంఠ పోరులో విజయనగరం జట్టు 10 పాయింట్స్ తో విజయకేతనం ఎగురవేసింది. రెండు రోజుల పాటు జరిగిన మహిళల కబడ్డీ పోటిల్లో నాలుగు జట్లు పాల్గొన్నాయి.

# గురుకుల పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

**విసన్నపేట మేజర్ న్యూస్:**



విస్సన్నపేట విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేసే ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సంక్రాంతి విశిష్టతను గురించి తమ ఉపన్యాసాల ద్వారా వివరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి భోగిమంటలు,ముగ్గులు వేసినారు. ఈ కార్యక్రమంప్రిన్సిపాల్ ఎర్రా రత్నాకర్,టీచర్స్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ

**పెదపారుపూడి మేజర్ న్యూస్**

మండల పరిధిలోని యలమర్రు గ్రామంలో గురువారం రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను తహసిల్దార్ బి.శ్రీను నాయక్ అందజేశారు. రైతులు రెవెన్యూ శాఖకు సంబంధించి తమకు ఉన్న సమస్యలను గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న ఈ సభల ద్వారా తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరింప చేసుకోవాలని ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనునాయక్ గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కొడాలి ఏసుపాదం, సర్వే డిప్యూటీ తహసిల్దార్ సుందరరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సనకా శ్రీనివాసరావు, సూరపనేని వెంకట సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షులు చెరుకూరి రమేష్, పిఎసిఎస్ అధ్యక్షులు నగుళ్ళ శ్రీనివాసరావు, రెవిన్యూ సిబ్బంది పలువు రైతులు పాల్గొన్నారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999

# నైనవరంలో కబ్జాకోరులకు అండగా అధికారులు

(మొదటి పేజీ తరువాయి..)

దశాబ్దాలుగా చిక్కుముడి వీడిపోని విజయవాడ రూరల్ మండలం పి.నైనవరం లోని సర్వే నంబర్ 93ఊర చెరువు ప్రభుత్వ భూమి.... ఎంతమంది అధికారులు వచ్చినా, గ్రామంలో అనేకమంది సర్పంచులు మారిన, ప్రభుత్వాలు మారిన, ఏమాత్రం చెక్కుచెదరని భూ ఆక్రమణలు జరుగుతున్న కూడా మనకెందుకులే అని పట్టి పట్టనట్టు వదిలేస్తున్నారు గ్రామపంచాయతీ పాలకవర్గం, రెవెన్యూ శాఖ అధికారులు. కనీసం నైనవరంలో చెరువులు ఉన్నాయా లేదో తెలియని ఇరిగేషన్ శాఖ అధికారులు. అడిగితే వచ్చాం, చూసాం వెళ్లిపోయాం ,అన్న మాట తప్ప కంటిచూపు పనులు చేసి మమ అనిపించడం ఇరిగేషన్ శాఖకు చెల్లుతుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. గ్రామ పంచాయతీలో చెరువు ఆక్రమణలు జరుగుతున్నాయని పంచాయతీ కార్యదర్శి నోటీసులో గ్రామస్థులు పెట్టినా ఇరిగేషన్ శాఖ వాళ్ళు లెటర్ పంపించారు. నేను ఎమ్మార్వోకి లేటర్ పెట్టాను. వాళ్లు వీఆర్వో పంచాయతీ సర్వేయర్ని పంపిస్తామని చెప్పటం జరిగిందని పంచాయతీ కార్యదర్శి వివరించడం గమనార్హం.కాని గ్రామ పంచాయతీలో కనిపించని సర్వేయర్, వీఆర్వో, పంచాయతీకి సర్వేయర్ ఉన్నరో లేదో కూడా తెలియని అయోమయంలో గ్రామ ప్రజలు ఉన్నారు. పైన అధికారులు ఏమాత్రం పట్టించుకోక పోగా ఊకదంపుడు మాటలు చెప్పడం తప్ప పని ఏ మాత్రం జరగటం లేదని గ్రామంలోని ప్రజలు విస్తు పోతున్నారు.ఎన్ని ఫిర్యాదులు చేసిన ,ఎంతమంది నాయకుల దగ్గరికి వెళ్లి కలిసిన ప్రయోజనం లేదన్నట్టు తెలుస్తూనే ఉంది.ఎమ్మార్వో ఎవరిని కాపాడటానికి ఆలస్యం చేస్తున్నారో అని ప్రజలలో అనేక సందేహాలు వినిపిస్తున్నాయి.గన్నవరం నియోజవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, తప్పు చేసిన వాడు ఎంతటి వాడైనా సరే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆజ్ఞాపించారు. కాలువలు, చెరువులు, భూ ఆక్రమణలకు గురైతే మాత్రం కఠినమైన చర్యలు తీసుకోమని చెప్పినా కూడా, అధికారులు మాత్రం తూతూ మంత్రంగా కావాల్సిన వారికి ఒకలాగా, వద్దు అనుకుంటే మరొక లాగా, గ్రామంలోని అధికార పార్టీ పెద్దలు చెప్తే వెండి పళ్లెంలో పెట్టించినట్టు ఇవ్వడం అలవాటుగా మారిపోయిందని, అడిగిన వారి మీద తిరగబడటం, ఆక్రమించుకోవడం తప్పు అని చెప్పిన వాళ్ళని అధికారం మా చేతిలో ఉంది మేము ఏది చెప్తే అదే జరుగుద్దని బెదిరింపులు సైతం బహిరంగంగానే చేస్తూ హెచ్చరిస్తున్నారు. సర్వే నెంబర్ 93 ఊర చెరువు భూమి 7 ఎకరాలు పైనే ఉన్నప్పటికీ రెండు లేదా మూడు ఎకరాలు మాత్రమే ఉంచి మిగిలినది కొత్త సచివాలయం ఆనుకుని ఉన్న భూమి మొదలుకొని రైస్ మిల్లులో చెరువు భూమిని ఆక్రమించుకొన్నా సరే అధికారులు ఏమాత్రం ప్పట్టించుకోకపోవడం వెనక అనేక అనుమానాలకు దారిచేస్తుంది.గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలు జీవించడానికి స్థలాలయితే ఉన్నా, ఆక్రమణలకు గురైన వాటిని తిరిగి స్వాధీనపరచుకొని నివాసం ఉండటానికి ఏర్పాటు కల్పిస్తే గ్రామంలోని జనాభా, పెరుగుతుంది,అభివృద్ధి జరుగుతుంది. ప్రభుత్వస్థలాలు పాతపాడు నున్న గ్రామాలలో నివాసం ఉండటానికి కేటాయించారు.ఆక్రమించుకున్న భూములను ఎమ్మార్వో ,కలెక్టర్, ఉప ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని వాటిని తొలగించి మా గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు, ఇస్తే ఊరి అభివృద్ధి చెందుతుంది.గ్రామంలోని ప్రజలంతా సొంత గ్రామంలో నివాసం ఉండటానికి అవకాశం కల్పిస్తే బాగుంటుందని గ్రామంలోని ప్రజలు విన్నవించుకుంటున్నారు.గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావునీ స్వయంగా పరిశీలించి ఊర చెరువు భూములు ఎవరైతే ఆక్రమించుకున్న వారికి,అండగా నిలబడుతున్నారో అటువంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఎమ్మార్వో ఈ విషయంపై కఠినమైన చర్యలు తీసుకొని,ఆక్రమించుకున్న ఊర చెరువు భూమిని (93)సర్వే చేయించి పంచాయతీ ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకునేలాగా చేయాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. దర్జాగా చెరువు భూముల ఆక్రమించుకొని బకెట్లు, బిందుల కంపెనీలు,రైస్ మిల్లులు స్థలాలు పేరుతో ఆక్రమించుకొని,చెరువు కట్టలపై ఇల్లు నిర్మించుకుంటున్న ఏమాత్రం కూడా అధికారులలో చలనం రాకపోవడం వెనక ఏదో రహస్యం దాగి ఉందని ప్రజలలో తీవ్రమైన చర్చకు దారితీస్తుంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.మరొకసారి ఇలాంటి తప్పులు జరగకుండా గ్రామంలోని ప్రజలకు అధికారులు అండగా నిలబడాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# ఇంటర్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశఎన్‌టీఆర్



**జిల్లా, జనవరి 08, మేజర్ న్యూస్ :**

ఎన్‌టీఆర్ జిల్లాలో ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలను (ఐపీఈ–2026) విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయ శాఖల అధికారులు ప్రణాళికాయుతంగా వ్యవహరిస్తూ.. పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. ఇంటర్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై సమన్వయ శాఖల అధికారుల సమావేశం నిర్వహించారు. ఇంటర్మీడియెట్ విద్య, పాఠశాల విద్య, రెవెన్యూ, పోలీస్, ప్రజా రవాణా, వైద్య ఆరోగ్యం, విద్యుత్, పోస్టల్, సమాచార, పౌర సంబంధాలు తదితర శాఖల అధికారులు హాజరైన ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియెట్ వొకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10 వరకు, జనరల్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి పదో తేదీ వరకు జరుగుతాయన్నారు. అదే విధంగా అత్యంత కీలకమైన థియరీ పరీక్షలు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24వ తేదీ వరకు 98 కేంద్రాల్లో జరుగుతాయని వివరించారు. థియరీ పరీక్షలు ఉదయం 9 గం. నుంచి మధ్యాహ్నం 12 గం. వరకు జరగనున్నట్లు తెలిపారు. 36,734 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 39,534 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొత్తం 76,268 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు వివరించారు. జిల్లా స్ట్రాంగ్ రూమ్, 17 స్టోరేజ్ పాయింట్ల భద్రతపై ప్రత్యేకంగా దృష్టిసారించాల్సిన అవసరముందన్నారు. పరీక్ష పత్రాలను స్టోరేజ్ పాయింట్ల నుంచి పరీక్షా కేంద్రాలకు తరలింపు మొదలు ప్రతి దశలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నిర్వహణ, బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిఘా విషయంలో పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లోనూ నో సెల్ ఫోన్ జోన్‌గా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రాక్టికల్, థియరీ పరీక్షలకు నాలుగు చొప్పున ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, థియరీ పరీక్షలకు మూడు సిటింగ్ స్క్వాడ్‌ల ఏర్పాటుకు అవసరమైన అధికారులు, సిబ్బందిని సిద్ధం చేయాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ఆర్‌టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని, పారిశుద్ధ్యంపైనా దృష్టిసారించాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రాథమిక చికిత్స కిట్లను అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాధికారి బి.ప్రభాకరరావు, డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, డీఈసీ సభ్యులు జి.ఝాన్సీ, ఎన్.వెంకటరావు, జి.వెంకటరమణ, కె.విష్ణుకాంత్, డీఈవో ఎల్.చంద్రకళ, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఏపీఎస్‌ఆర్‌టీసీ అధికారి టి.సాయిచరణ్‌తేజ, పోస్టల్, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖలో పనిచేస్తున్న బిసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

## బీసీ సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షులు ఆర్. కృష్ణయ్య

**విజయవాడ మేజర్ న్యూస్ :**

విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షులు ఆర్. కృష్ణయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ శాఖలో పని చేస్తున్న బిసి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేసారు. పీఆర్సీ, డీఏ పెంపు, తదితర అంశాలను క్యాబినెట్లో ఆమోదం తెలిపేలా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జి.కె వీరభద్రయ్య, కార్యదర్శి ముప్పసాని రామకృష్ణ లు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా బిసి ఉద్యోగుల డిమాండ్లు అలాగే ఉన్నాయని.. అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు తమ పట్ల సానుకూలంగా స్పందించి పదోన్నతులు, డీఏ పెంపు, పీఆర్సీ అందించాలని కోరారు...

# సాగులో సమగ్ర పోషక సస్య రక్షణ యాజమాన్యం మీద శిక్షణ



**వత్సవాయి జనవరి 8 మేజర్ న్యూస్ :**

మండలం లోని మక్కపేట గ్రామం లో రైతులకి రబీ పంటలలో లో సమగ్ర పంటల యాజమాన్యం మీద శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా వనరుల కేంద్రం, డి.డి.ఏ, వెంకటేశ్వరావు, జగ్గయ్యపేట అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సి భవాని, కె.వి.కె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్.ఎం.రవి కిషోర్ సేద్య విభాగ శాస్త్రవేత్త డాక్టర్. పిఎన్ శివప్రసాద్ మరియు మండల వ్యవసాయ అధికారి జి. సత్యనారాయణ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతులకు రబి పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ రవి కిషోర్ మాట్లాడుతూ మొక్కజొన్నల పంటలో చీడపీడల యాజమాన్య పద్ధతులు అలాగే డాక్టర్ పిఎన్ శివప్రసాద్ మాట్లాడుతూ ఎరువుల యాజమాన్యం, జీవన ఎరువులు గురించి, రబీలో జింక్ లోపం యాజమాన్యం గురించి వివరించడం జరిగింది. వివిధ పంటల్లో జీవన ఎరువులు వాటి ప్రాముఖ్యత వివిధ సూక్ష్మ మరియు స్థుల పోషకాల స్థిరీకరణ గురించి వివరించడం జరిగింది. వెంకటేశ్వలు, డి డి ఏ ఎన్టీఆర్ వారు పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలను మరి సమగ్ర పోషక యాజమాన్యం లోని ఉపయోగాలను వివరించారు. భవాని గారు ప్రస్తుతం ఎరువులు యొక్క లభ్యత మరియు రబీ పంట నమోదు గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారులు, ఆర్. ఎస్. కె. సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పామర్రు సెంటర్లో ఆక్రమణలు స్వచ్ఛందంగా తొలగించండి :

**పామర్రు మేజర్ న్యూస్**



పామర్రు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో దుకాణ యజమానులు, ఆటో యజమానులు, డ్రైవర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. సిఐ వి.సుధాకర్ ఈ సందర్భంగా పామర్రు సెంటర్లో ఉన్న ఆక్రమణల కారణంగా ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతోందన్నారు. అంతేకాక సెంటర్ లో ఆర్టీసీ బస్సులు ఆగే ప్రదేశాలలో సైతం ఆక్రమణలు ఉండటంతో ప్రయాణికులు కూడా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దుకాణదారులు స్వయంగా ఆక్రమణలు తొలగించుకోవాలని, అలాగే బస్సులు ఆగే ప్రదేశాలలో ఆటోలు నిలపకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆటో యజమానులు, డ్రైవర్లకు సూచనలు ఇచ్చారు. ఆక్రమణల కారణంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘనకు గురవుతున్నాయనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించుకోవాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ నిబంధనలకు ఉల్లంఘన జరగకుండా ఉండేలా దుకాణ యజమానులు, ఆటోల డ్రైవర్లు తగు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా దుకాణ యజమానులు స్పందించి స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగించుకోవాలని లేకుంటే భవిష్యత్తులో తీసుకుపోయే చర్యలకు వారే బాధ్యులు అవుతారని సిఐ శుభాకర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్సై వి.రాజేంద్రప్రసాద్, తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, పంచాయతీ కార్యదర్శి ఎ.సలీం, పంచాయతీ శానిటరీ ఇన్స్పెక్టర్, పలు దుకాణాల యజమానులు, ఆటోల యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.



# హాస్టల్ విద్యార్థులకు స్టడీ టేబుల్స్ పంపిణి



**పెదపారుపూడి మేజర్ న్యూస్**

హాస్టల్ విద్యార్థుల శ్రేయస్సుకు జిల్లా కలెక్టర్ ఆలోచన చేసి సంకల్పం పేరు తో ఆచరణ దిశగా అడుగులు వేసి పంపిణీ చేస్తున్న ఉపకరణాలను విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోవాలని పెదపారుపూడి మండల ఇంచార్జి ఎంపీడీఓ విజయ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం పెదపారుపూడి బి.సి బాలుర వసతి గృహంలో జరిగిన స్టడీ టేబుల్స్ పంపిణీ కార్యక్రమ సభకు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి ఎంపీడీఓ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రేరణ తో అధికారుల సహకారంతో హాస్టల్ విద్యార్థులకు చేయూతగా స్టడీ టేబుల్స్ అందించడం జరుగుతుందని అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దార్ బి.శ్రీనూనాయక్ మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించి తల్లి తండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ చెడు వ్యసనాల వలన వ్యక్తిగత నష్టంతో పాటుగా సమాజానికి కూడా హాని అని, ఆ దిశలో ఆలోచనలు చేయకుండా చూసుకోవాలని సూచించారు. డిప్యూటీ ఎంపీడీఓ వంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కేవలం విద్య మాత్రమే ఎదుగుదలకు సోపానం అని, ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి తీసుకుని వెళ్తుందని, కావున చదువు పట్ల శ్రద్ధ అలవరచు కోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం విద్యార్థులకు స్టడీ టేబుల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ పూర్ణ చంద్రరావు, హాస్టల్ వార్డెన్స్ వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శరణు ఘోషతో శబరి యాత్ర

## ఇరుముడి భారం కాదు భక్తి భారంగా మోసిన స్వాములు త్యాగం నియమం విశ్వాసంతో సన్నిధి వైపు ప్రయాణం



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్;**

ఇబ్రహీంపట్నం మండలంలో శ్రీ దసాంజనేయ స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములు 41 దినములు దీక్ష కాలం పూర్తి చేసుకుని శ్రీ అయ్యప్ప భక్తి బృందాం మేదూరి నాగభూషణం గురుస్వామి చేతుల మీదుగా ఇరుముడి కట్టుకొని శబరిమలై బస్సు యాత్ర గా సన్నిధానానికి బయలుదేరారు. ఈ సందర్భంగా ప్రజా గళం న్యూస్ రిపోర్టర్ వేముల నాగరాజు గురుస్వాములను గౌరవించి శాలువాతో ఘనంగా సన్మాంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆహార నియంత్రణ బ్రహ్మచర్యం ఆత్మ శుద్ధి నిరంతరణ నామస్మన్నతో తమ మలుచుకున్న స్వాములు సంకల్పానికి ఆలయ ప్రాగణం సాక్షిగా నిలిచిందన్నారు. కర్పూర హారతి మంగళ వాయిద్యాలతో స్వామియే శరణం అంటూ శరణు మనసును అయ్యప్ప శరణ ఘోషతో మారుమోగిన ఇబ్రహీంపట్నం మేదూరి నాగభూషణం గురుస్వామి ఆధ్వర్యంలో 40 మంది స్వాములు ఇరుముడి ధరించి శబరిమలై యాత్ర దిశగా అడుగులు వేశారు. అయ్యప్పలు ఇరుముడి భారం కాదు భక్తి భారమే తమ భుజాలపై ఉందన్న భావన ప్రతి స్వాముల ముఖంలో ప్రతి ఫలించింది. కుటుంబాలను కష్టాలను కోరికలను తాత్కాలికంగా త్యాగం నియమం విశ్వాసంతో సాగిన యాత్ర భక్తి అంటే ఏంటో భరోసా చాటి చెప్పింది. నియమబద్ధమైన దీక్షతో శుద్ధమైన మనసును తీసుకొని శబరిమలై సన్నిధి వైపు సగిన ఈ ప్రయాణం ఇబ్రహీంపట్నం భక్తుల్లో ఉత్సవాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో ప్రజా గళం న్యూస్ రిపోర్టర్ వేముల నాగరాజు, గురుస్వాములు కుంచం ఏడుకొండలు, దేవళ్ళ లక్ష్మణరావు, మేదూరి మణి, సంగీతరావు మాత, అంకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు

# పోషకాహారం పంపిణీ



**చల్లపల్లి,మేజర్ న్యూస్**

లయన్ క్లబ్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ పుట్టినరోజు సందర్భం గా జిల్లా గవర్నర్ వివిపిఎస్. ఆంజనేయులు ఆదేశానుసారం హంగర్ సర్వీస్ వీక్ కార్యక్రమంలో భాగం గా చల్లపల్లి జడ్పీహైస్కూల్లో 6,7 తరగతులు చదువుతున్న 100 మంది విద్యార్థినీ విద్యార్థులకు చల్లపల్లి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో పోషకాహారాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంతోపాటు గతంలో నేత్రపరీక్షలు చేసి కళ్లజోళ్లు అవసరమని గుర్తించిన విద్యార్థులకు క్లబ్ తరపున ఉచితంగా కళ్లజోళ్లు పం పిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ముమ్మనేని నాని, వరదా హరిగోపాల్, జోన్చైర్మన్ మోపిదేవి వెంకటేశ్వరరావు, నర్రా సాయిబాబు, ఉప్పల సాంబశివరావు, ఏఎన్ఆర్కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు, వేధింపులకు భయపడవద్దు

## పార్టీ అండగా నిలుస్తుంది.. మాజీ ఎమ్మెల్యే కైలే



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్**

మండల పరిధిలోని గరికపర్రు గ్రామంలో ఇటీవల వైయస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా ఫ్లెక్సీ కట్టారనే నెపంతో వైఎస్సార్సీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి, అర్ధరాత్రి వరకు స్టేషన్ లో పెట్టారని పామర్రు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన గరికపర్రు గ్రామంలో పోలీసు బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవైఎస్సార్సీపీ క్యాడర్ ఎవరూ భయపడవద్దని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు. అక్రమ కేసులు, వేధింపులపై పార్టీ లీగల్ సెల్ అవసరమైన న్యాయసహాయం అందిస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ దన్నుతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, వ్యవస్థలు దిగజార్చేలా వ్యవహరిస్తున్న పోలీసుల తీరును ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. రానున్న కాలంలో అటువంటి పోలీసులపై చర్యలు తప్పవని ఈ సందర్భంగా అనిల్ కుమార్ హెచ్చరించారు.

# రైతు రుణాలు వసూలు చేస్తేనే మీకు జీతాలు అంటూ కండిషన్ పెట్టడం హేయమైన చర్య

**కొండూరు మేజర్ న్యూస్ ;**



ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలంలో సహకార పరిమితి సంఘంలో పనిచేస్తున్న మండలంలోని కార్యదర్శులు ఉద్యోగస్తులు గత నాలుగు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది 2019లో జీవో నెంబర్ 36 అమలు చేయాలని ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జీవో జారీ చేయడం జరిగింది. దాన్ని ఇప్పుడు అమలు చేసి ఉద్యోగస్తులకు గౌరవ వేతనం మరియు పిఆర్సి వెంటనే చెల్లించాలని సిఐటియు సి ఏఐటి యు సి సంఘాలు డిమాండ్ చేశాయిల రైతు రుణాలు వసూలుకు ఉద్యోగస్తుల అహర్నిశలు పనిచేస్తున్నారని రైతుల మొండి బకాయిలు అడ్డంపెట్టి వారి జీతాలు కటింగ్ చేయడం సబబు కాదని వీటన్నిటిని పరిగణలో తీసుకొని జీవో నెంబర్ 36 అమలు చేసి సహకార పరమతి సంఘం ఉద్యోగస్తులకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ఉద్యోగస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# జూదం ఆడుతున్న నలుగురు వ్యక్తుల అరెస్టు

**పామర్రు మేజర్ న్యూస్**

మండల పరిధిలోని కురుమద్దాలి గ్రామంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి నిర్వహించి నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పామర్రు ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ తెలిపారు. కురుమద్దాలి గ్రామం వద్ద పుల్లేరు కాలువ గట్టు పై పేకాట ఆడుతున్న నలుగురిని పట్టుకుని వారి వద్ద నుండి 2,100 రూపాయల నగదు, నాలుగు మోటార్ సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.